JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి I మంగళవారం 24-03-2026
Medchal - Malkajgiri I Tuesday 24-03-2026
Follow: jayabherinews
సంపుటి : 02 I సంచిక : 296
పేజీలు : 8 I వెల : 5
Vol. 02 I Issue 296 I Pages : 8 I ₹: 5


3 లో



# స్మార్ట్ గవర్నెన్స్ పై దృష్టి సారించాలి

*శాసనమండలి సభ్యులు లేవనెత్తిన ఒక ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి.. హైదరాబాద్ నగర అభివృద్ధిలో భాగంగా మెట్రో, రోడ్ల విస్తరణపై సమగ్రంగా వివరించారు. లాస్ట్‌మైల్ కనెక్టివిటీ లక్ష్యంతో రూ. 24 వేల కోట్లతో మెట్రో రెండో దశ 76 కి.మీ మేరకు విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని చెప్పారు. "మూసీ సుందరీకరణతో పాటు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మించుకోవడం వల్ల హైదరాబాద్ ఒక అద్భుతమైన నగరంగా మారుతుంది. ట్రాఫిక్ నియంత్రణ కోసం రోడ్లను 3 రకాలుగా విభజించి అభివృద్ధి ప్రణాళికలు తీసుకున్నాం, అండర్ పాస్, సర్ఫేస్ రోడ్లు, ఎలివేటెడ్ కారిడార్లు నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశాం.*

- **శాసనమండలిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
- **హైదరాబాద్ నగర అభివృద్ధిలో భాగంగా మెట్రో, రోడ్ల విస్తరణపై సమగ్రంగా వివరించారు**
- **360 కి.మీ మేరకు విస్తరించి ఉండే రీజినల్ రింగ్ రోడ్డుకు ఓఆర్ఆర్‌కు మధ్యన రేడియల్ రోడ్లను చేపట్టాం**

**జయభేరి, హైదరాబాద్ :**

హైదరాబాద్ నగర జీవన ప్రమాణాలను మెరుగు పరచడంలో భాగంగా ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించడానికి మెట్రో విస్తరణ, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాలు చేపట్టడం వంటి బృహత్తరమైన ప్రణాళికలతో ప్రభుత్వం ముందుకు వెళుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఓఆర్ఆర్ లోపలి కోర్ అర్బన్ ప్రాంత పరిపాలన మొత్తం ఒక గొడుగు కిందకు తెచ్చి హైదరాబాద్ నగర అభివృద్ధికి స్పష్టమైన రోడ్ మ్యాప్‌ను రూపొందించామని చెప్పారు. ఉత్తర తెలంగాణ మార్గంలో అటు కరీంనగర్, ఇటు మేడ్చెల్ వైపు కంటోన్మెంట్ ప్రాంతం బాటిల్ నెక్‌గా మారింది. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రక్షణ శాఖ నుంచి 153 ఎకరాలు సేకరించాం. రక్షణ శాఖకు భూమికి బదులుగా భూమి కేటాయించాం. దేశంలో ఎక్కడా లేని విధంగా బేగంపేట ఎయిర్‌పోర్ట్ రన్‌వే కింద నుంచి ఉత్తర తెలంగాణ వైపు వెళ్లే ప్రయాణికుల ఇబ్బందులు తొలగించడానికి అండర్ టన్నెల్ నిర్మాణానికి అనుమతి తీసుకున్నాం. పనులు కొనసాగుతున్నాయి. నల్గొండ వైపు వెళ్లే వారికి బాటిల్ నెక్‌గా మారిన నల్గొండ చౌరస్తా జంక్షన్ వద్ద ఎలివేటెడ్ కారిడార్ జూన్, జూలై నాటికి అందుబాటులోకి రానుంది. బాటిల్ నెక్స్‌ను తొలగించి నిరంతర ప్రయాణానికి 29 ప్రాంతాల్లో అండర్ పాస్, సర్ఫేస్ రోడ్స్, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మాదాపూర్, పంజాగుట్ట చౌరస్తా తదితర ప్రాంతాల నుంచి ఎయిర్ పోర్టుకు వెళ్లాలంటే ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కమాండ్ కంట్రోల్ సెంటర్ రోడ్,

...మిగతాది 2 లో


# కొవిడ్ తరహాలోనే ఈ సవాల్‌నూ ఎదుర్కొందాం



- **53 లక్షల మెట్రిక్ టన్నుల స్ట్రాటజిక్ రిజర్వ్ పెట్రోల్ ఉంది**
- **సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధంగా ఉంది : మోదీ**

**న్యూఢిల్లీ, మార్చ్ 23 :**

పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితిపై ఇవాళ ప్రధాని మోదీ లోక్‌సభలో మాట్లాడారు. దౌత్యం, చర్చల ద్వారానే సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. దౌత్యపరమైన అంశంలో భారత్ స్పష్టంగా ఉందని, శ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు భారత్ ప్రయత్నిస్తోందన్నారు. ఇరాన్‌పై అమెరికాఇజ్రాయెల్ దళాలు దాడులు చేస్తున్న నేపథ్యంలో పశ్చిమాసియా పరిస్థితులు ఆందోళనకరంగా మారిన విషయం తెలిసిందే. హోర్ముజ్ జలసంధిని మూసివేయడంతో చమురు సమస్యలు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ తన ప్రసంగంలో పలు అంశాలను ప్రస్తావించారు. ఈ యుద్ధం నుంచి ఉద్భవించే పరిస్థితులు చాన్నాళ్లు ప్రభావం చూపనున్నట్లు ఆయన వెల్లడించారు. ఆ పరిస్థితులను ఎదుర్కోనేందుకు సిద్ధంగా ఉండాలని, ఐక్యంగా ఉండాలని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిని కొందరు అడ్వాంటేజ్ తీసుకునే అవకాశాలు ఉన్నాయని, అందుకే శాంతి భద్రతలను సరైన రీతిలో మానిటర్ చేయాలన్నారు. సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధాని అన్నారు. గత దశాబ్దం కాలం నుంచి ఇలాంటి సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ప్రియార్టీ ఇచ్చామని, దీనిలో భాగంగా ముడి చమురును స్టోరేజీని పెంచామన్నారు. భారత్ వద్ద ప్రస్తుతం 53 లక్షల మెట్రిక్ టన్నుల స్ట్రాటజిక్ రిజర్వ్ పెట్రోల్ ఉందని ప్రధాని వెల్లడించారు. ఇది ఆయల్ కంపెనీల వద్ద ఉన్న రిజర్వ్‌లకు సంబంధం లేనిదని ఆయన అన్నారు. గడిచిన 11 ఏళ్ల కాలంలో రిఫైనరీ కేపాసిటీ కూడా పెంచుకున్నామని ప్రధాని తెలిపారు. వ్యవసాయంపై కూడా పశ్చిమాసియా యుద్ధ ప్రభావం పడుతుందని, కానీ ప్రభుత్వం మాత్రం కావాల్సినంత ఫెర్టిలైజర్‌ను సమకూర్చుతోందన్నారు. రైతులపై కోవిడ్ లాంటి పరిస్థితులు ప్రభావం పడకుండా చూస్తున్నామన్నారు. రైతులను ఆదుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. పశ్చిమాసియాలో యుద్ధం మొదలైన తర్వాత ఇప్పటి వరకు 3.75 లక్షల మంది భారతీయులు తిరిగి వచ్చినట్లు చెప్పారు. కేవలం ఇరాన్ నుంచి 1000 మంది భారతీయులు సురక్షితంగా వచ్చినట్లు వెల్లడించారు. దీంట్లో ఎంబీబీఎస్ చదువుతున్న 700 మంది విద్యార్థులు ఉన్నారు. పశ్చిమాసియా ప్రభావాన్ని తగ్గించేందుకు స్వల్ప కాలిక, మధ్యశ్రేణి, దీర్ఘకాలిక వ్యూహాలను అనుసరిస్తున్నట్లు చెప్పారు. యుద్ధం జరుగుతున్న పశ్చిమాసియాలో పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. పశ్చిమాసియా సంక్షోభం పట్ల భారత పార్లమెంట్ ఒకే స్వరాన్ని వినిపించాలన్నారు. ఆ సంక్షోభం మొదలై మూడు వారాలు దాటిందని, ప్రతి ఒక్కరికీ అది ప్రభావం చూపుతోందని, యుద్ధం జరుగుతున్న దేశాలతో భారత్‌కు కీలకమైన వ్యాపార లావాదేవీలు ఉన్నట్లు ఆయన చెప్పారు. భారత్ వద్ద 53 లక్షల మెట్రిక్ టన్నుల పెట్రోలియం రిజర్వ్‌లు ఉన్నాయని, ఇథనాల్ బ్లెండింగ్ వల్ల.. గతంతో పోలిస్తే భారత్ సుమారు 4.5 కోట్ల బ్యారళ్ల ఇంధనాన్ని తక్కువ దిగుమతి చేసుకుంటోందని ప్రధాని తెలిపారు.



# ఉద్రిక్తతలకు తెరపడినట్టేనా..!

- **ఇరాన్ యుద్ధంపై ట్రంప్ కీలక ప్రకటన**

**జయభేరి, న్యూ డిల్లీ, మార్చ్ 23 :**

పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్‌తో చర్చలు మంచి వాతావరణంలో జరుగుతున్నాయని తెలిపిన ట్రంప్ తాత్కాలికంగా విరామం ప్రకటిస్తున్నట్టు చెప్పారు. సోమవారం ట్రుత్ సోషల్ పోస్ట్‌లో ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలపై దాడులు నిలిపి వేస్తున్నామని అమెరికా అధ్యక్షుడు వెల్లడించారు. ట్రంప్ ప్రకటనతో మూడు వారాలకు పైగా ఇరుదేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలకు తెరపడే అవకాశముంది. హర్మ్యాజ్ జలసంధిని తెరిచి ఉంచేందుకు ఇరాన్‌కు 48 గంటల

...మిగతాది 2 లో




# బియ్యం ఎగుమతుల్లో స్కాం దానికి బాధ్యులు ఎవరు..?

- **హరీష్ వర్సెస్ ఉత్తమ్**

**జయభేరి, హైదరాబాద్, మార్చి 23 :**

రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో బియ్యం ఎగుమతుల చుట్టూ భారీ కుంభకోణం జరిగిందంటూ ఇవాళ అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. సీబీఐ , ఈడీ ) వంటి కేంద్ర దర్యాప్తు సంస్థల కేసుల్లో నిందితుడిగా ఉన్న వ్యక్తిని ప్రభుత్వానికి అడ్వైజర్గా ఎలా నియమించుకుంటారని ఆయన ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై తక్షణమే 'హౌజ్ కమిటీ' వేయాలని డిమాండ్ చేశారు.

**దానికి బాధ్యులు ఎవరు..?**

వేల కోట్ల బ్యాంక్ ఫ్రాడ్, బంగారం స్మగ్లింగ్ వంటి సీబీఐ, ఈడీ కేసుల్లో నిందితుడిగా ఉన్న ప్రేమ్ చంద్ గార్గ్ అనే వ్యక్తిని బియ్యం ఎగుమతులకు అడ్వైజర్గా ఎందుకు నియమించుకున్నారని హరీశ్ రావు నిలదీశారు. ఆయన ఇచ్చిన తప్పుడు సలహాల వల్లే రాష్ట్ర ఖజానాకు భారీ గండి పడిందని ఆరోపించారు. పది లక్షల మెట్రిక్

...మిగతాది 2 లో

# ఏపీలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్




- **రూ.1,35,964 కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటు**
- **రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి ఈ ప్లాంట్ కీలకం**
- **శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి కుమారస్వామి**
- **నిర్మాణ పనులు పూర్తి చేసి 2029 నుంచి ఉత్పత్తిని ప్రారంభించాలని కంపెనీ ప్రణాళికలు సిద్ధం**

**జయభేరి, అనకాపల్లి :**

ఆంధ్రప్రదేశ్‌లో అనకాపల్లి జిల్లా నక్కపల్లి సమీపంలోని రాజయ్యపేటలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నారు. రూ.1,35,964 కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్‌కు నేటి సాయంత్రం భూమిపూజ నిర్వహించారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి ఈ ప్లాంట్ కీలకం కానుంది. ఈ కార్యక్రమానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి, కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస వర్మ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, ఆర్సెలార్ మిట్టల్ అధినేత లక్ష్మీ మిట్టల్, కంపెనీ ప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం వారు శిలాఫలకం ఆవిష్కరించారు. అంతకుముందు, స్టీల్ ప్లాంట్ నిర్మాణ నమూనాను లక్ష్మీ మిట్టల్..

...మిగతాది 2 లో



# కొండెక్కిన కోడి ధరలు

- **మాంసం ప్రియులకు షాకింగ్ న్యూస్**

**జయభేరి, హైదరాబాద్ :**

గత కొన్ని రోజులుగా పెరుగుతూ వస్తున్న చికెన్ ధరలు.. తాజాగా భారీ స్థాయిలో ఎగబాకుతోంది. ఎందుకంటే చికెన్ ధరలు భారీగా పెరిగాయి. ఆదివారం బహిరంగ మార్కెట్లో కిలో చికెన్ (స్కిన్లెస్) ధర రూ.340 వరకు ఉండగా, అదే వారం రోజుల కిందట కిలో చికెన్ ధర రూ.260 వరకు ఉంది. చికెన్ ధరలు ఒక్కసారి పెరగడంతో సామాన్యులు కష్టంగా మారిపోయింది. ముందే యుద్ధం కారణంగా ఒక్కొక్కటిగా ధరలు పెరిగిపోతుండటంతో సామాన్య ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పుడు చికెన్ ధరలు పెరగడం మరింత ఆందోళన కలిగిస్తోంది. గతంలో ఒక గుడ్డు ధర రూ.8 వరకు ఉండగా.. ఇప్పుడు రూ.4..20 పైసల వద్ద కొనసగుతోంది. కోడిగుడ్లు ఎగుమతి ఆగిపోవడంతో ధరలు పడిపోయాయని పౌల్ట్రీ యజమానులు చెబుతున్నారు.

▶▶ మొదటిపేజీ తరువాయి

## స్మార్ట్ గవర్నెన్స్ పై దృష్టి సారించాలి

ఎమ్మెల్యే కాలనీ, దుర్గం చెరువు, రామానాయుడు స్టూడియో, హైకోర్టు జడ్జెస్ క్వార్టర్స్, మహాప్రస్థానం, కోహినూర్ హోటల్ నుంచి రాయదుర్గం నాలెడ్జ్ పార్క్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మించి దానిని పీవీ ఎక్స్‌ప్రెస్ వేకు అనుసంధానం చేయాలన్న ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి. హైదరాబాద్ మెట్రో ప్రారంభమైనప్పుడు దేశంలోనే రెండో స్థానంలో ఉండగా, గత దశాబ్దకాలం ఎలాంటి విస్తరణ కార్యక్రమాలు చేపట్టకపోవడంతో 9వ స్థానంలోకి పడిపోయాం. హైదరాబాద్ నగరానికి ఎక్కడి నుంచి అయితే ట్రాఫిక్ ప్రారంభమయ్యే హయత్‌నగర్, రామచంద్రాపురం లాంటి లాస్ట్ మైల్ కనెక్టివిటీ ప్రాంతాలకు మెట్రో విస్తరించాల్సిన అవసరం ఉంది.

మెట్రో పనులను విస్తరించాలని భావించినప్పుడు ఎల్ అండ్ టీ సంస్థ ఈ వ్యాపారం నుంచి తప్పుకున్నామని ప్రకటించిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు మెట్రోను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించింది. ఎల్బీనగర్ వద్ద మెట్రో ఆగిపోయింది.

హైదరాబాద్‌కు ట్రాఫిక్ ప్రారంభమయ్యే హయత్‌నగర్ వరకు మెట్రోను విస్తరించాలి. అంతర్జాతీయ విమానాశ్రయానికి మెట్రో కనెక్టివిటీ లేదు. అందుకే నాగోల్, ఎల్బీనగర్, ఓవైసీ హాస్పిటల్, చాంద్రాయగుట్ట, రాజేంద్రనగర్ మీదుగా శంషాబాద్ వరకు మెట్రోను పొడగిస్తున్నాం. గౌలిగూడ వద్ద ఆగిపోయిన మెట్రో పనులను పునరుద్ధరించి ఫలక్‌నుమా, చాంద్రాయగుట్ట జంక్షన్‌కు కనెక్ట్ చేస్తున్నాం.

లక్షలాది మంది ఐటీ ఉద్యోగులు పనిచేస్తున్న ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నియోపోలిస్ వరకు పొడగించాల్సి ఉంది. బీహెచ్ఈఎల్, రామచంద్రాపురం నుంచి అత్యధిక ట్రాఫిక్ ఉంటుంది. చందానగర్ వరకు, నియోపోలిస్ కనెక్ట్ చేస్తూ విస్తరించాల్సి ఉంది. నగరంలో ఫుట్‌పాత్‌లను ఆక్రమించడం వల్ల కూడా పాదచారులకు అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

ట్రాఫిక్ సమస్యలేర్పడుతున్నాయి. చిరు వ్యాపారులకు కొంత కష్టమైనప్పటికీ ప్రయాణికులకు ఇబ్బంది కలిగించకుండా ఆపరేషన్ రోప్ పేరుతో ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలను తొలగిస్తున్నాం. పార్కింగ్ కూడా అతిపెద్ద సమస్యగా మారింది. అందుకే కేబీఆర్ పార్క్, నాంపల్లి తదితర ప్రాంతాల్లో మల్టిలెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేశాం. 360 కి.మీ మేరకు విస్తరించి ఉండే రీజినల్ రింగ్ రోడ్డుకు ఓఆర్ఆర్‌కు మధ్యన రేడియల్ రోడ్లను చేపట్టాం. మూసి రెజువెనేషన్ లో భాగంగా హిమాయత్ సాగర్ జంక్షన్ నుంచి మూసీ వెంట గౌరవెల్లి వరకు గౌలిగూడ, చాదర్‌ఘాట్, అంబర్‌పేట, నాగోల్ జంక్షన్లలో ట్రంపెట్లను ఏర్పాటు చేస్తూ ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తాం. ఈ కారిడార్ వల్ల హిమాయత్‌సాగర్ నుంచి గౌరవెల్లి వరకు 43 కి.మీ మేరకు ఎలివేటెడ్ కారిడార్‌తో ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయి. ఈ రకంగా 783 చ.కి.మీ మేర విస్తరించి ఉన్న కోర్ అర్బన్ రీజియన్ కోర్ ప్రాంత సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశాం. పరిపాలనా సౌలభ్యం కోసం హైదరాబాద్, సైబరాబాద్, మేడ్చల్ కార్పొరేషన్‌స్‌ను, 4 పోలీస్ కమిషనరేట్లను ఏర్పాటు చేశాం..” అని ముఖ్యమంత్రి వివరించారు.

## ఉద్రిక్తతలకు తెరపడినట్టేనా..!

సమయం ఇచ్చిన డొనాల్డ్ ట్రంప్ యుద్ధంపై కీలక ప్రకటన చేశారు. మూడు వారాకులపైగా ఇరాన్ నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కొన్న ట్రంప్.. తాత్కాలికంగా విరామం ప్రకటిస్తున్నట్టు తెలిపారు. ‘అమెరికా, ఇరాన్ మధ్య గత రెండు రోజులుగా మంచి వాతావరణంలో చర్చలు జరుగుతున్నాయని చెప్పడానికి సంతోషిస్తున్నా. పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాల రక్షణ గురించీ చర్చలు జరుగుతున్నాయి.

ఈ వారం మొత్తం ఇరుదేశాల మధ్య పలు అంశాల మీద లోతైన చర్చలు జరుగనున్నాయి. ప్రస్తుతం రెండు దేశాల మధ్య చర్చలు ఫలప్రదంగా సాగుతున్నందున.. ఇరాన్ పవర్ ప్లాంట్లు, ఇంధన వనరులపై ఐదు రోజుల పాటు ఎలాంటి సైనికి దాడులకు పాల్పడవద్దని మా యుద్ధ విభాగానికి ఆదేశాలిచ్చాను. ఈ విషయంపై ఆసక్తి చూపిస్తున్నందుకు మీ అందరికీ ధన్యవాదాలు’ అని ట్రంప్ పేర్కొన్నారు.

## దానికి బాధ్యులు ఎవరు..?

టన్నుల బియ్యాన్ని ఫిలిప్పీన్స్ కు ఎగుమతి చేస్తామని, ఇది ఒక అంతర్జాతీయ విజయం అని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం.. తీరా చూస్తే కేవలం 22,750 టన్నుల దగ్గరే ఎందుకు ఆగిపోయిందని ప్రశ్నించారు. ఏడాది కాలంగా సుమారు 7,500 టన్నుల బియ్యం కాకినాడ పోర్టు )లోనే నిలిచిపోయి పురుగులు పడుతున్నాయని, దీనికి బాధ్యులు ఎవరని ఆయన అడిగారు. వాటాల బేరసారాలు కుదరకపోవడం వల్లే ఎగుమతులు ఆగిపోయాయని హరీశ్ రావు ఆరోపించారు.

కాంగ్రెస్ పాలన పారదర్శకంగా ఉంటే, తాము తప్పు చేయలేదని భావిస్తే.. ఈ కుంభకోణాలపై విచారణకు హౌజ్ కమిటీ వేయాలని, దీనిని తాము ఆధారాలతో సహా నిరూపిస్తామని సవాల్ విసిరారు.హరీశ్ రావు ఆరోపణలను పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇవన్నీ నిరాధారమైన ఆరోపణలని కొట్టిపారేశారు. హరీశ్ రావు సిఫార్సు చేసిన వారిని అడ్వైజర్లుగా పెట్టుకోలేదనే అక్కసుతోనే సభలో ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

ప్రేమ్ చంద్ గార్గ్కు ఫిలిప్పీన్స్ బియ్యం ఎగుమతులకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఇది కేవలం తెలంగాణ ప్రభుత్వం, ఫిలిప్పీన్స్ ప్రభుత్వం మధ్య జరిగిన ఒప్పందమని స్పష్టం చేశారు. ఫిలిప్పీన్స్లో నెలకొన్న రాజకీయ సంక్షోభం వల్ల అక్కడ అన్ని రకాల దిగుమతులపై ఆంక్షలు విధించారని, అయితే కేవలం తెలంగాణ రైస్ ఇంపోర్టుకు మాత్రమే మినహాయింపు ఇచ్చారని తెలిపారు. కేవలం ఒక్క రేషన్ బియ్యం షిప్మెంట్ మాత్రమే కాకినాడలో ఆగిపోయిందని మంత్రి ఉత్తమ్ వివరణ ఇచ్చారు.

## ఏపీలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్

సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి కుమారస్వామికి వివరించారు. అనంతరం, నేతలందరూ ప్లాంట్ స్థలంలో ఏర్పాటు చేసిన ఎక్స్‌పీరియన్స్ జోన్‌ను సందర్శించారు.రాజయ్యపేటలో నిర్మిస్తున్న ఈ ప్లాంట్ ద్వారా ఏడాదికి 17.8 మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. నిర్మాణ పనులు పూర్తి చేసి 2029 నుంచి ఉత్పత్తిని ప్రారంభించాలని కంపెనీ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ భారీ ప్రాజెక్టు రాష్ట్ర పారిశ్రామిక ముఖచిత్రాన్ని మార్చగలదని అంచనా వేస్తున్నారు. దీనిద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

## భారీ నష్టాల్లో మార్కెట్లు

✍ జయభేరి, ముంబై, మార్చి 23:

స్టాక్ మార్కెట్‌లో భారీ పతనం కనిపించింది. కీలక బెంచ్‌మార్క్ సూచీలు బిఎస్ఈ సెన్సెక్స్, ఎన్ఎస్ఇ నిఫ్టీ 50 భారీ నష్టాలతో ముగిసాయి. 30 షేర్ల బిఎస్ఈ సెన్సెక్స్ ఇండెక్స్ 800.38 పాయింట్లు లేదా 1.07 శాతం పతనంతో ప్రారంభమైంది. మధ్యాహ్నం సుమారు 12:50 గంటలకు సెన్సెక్స్ 1900 పాయింట్లు పతనమై 72,686 స్థాయి వద్ద ట్రేడవుతోంది.పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల వల్ల ముడి చమురు ధరలు పెరుగుతూనే ఉన్నాయిభారత స్టాక్ మార్కెట్ నుండి విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల నిధులు నిరంతరం బయటకు వెళ్లిపోతున్నాయి. వారి పెట్టుబడిని విత్ డ్రా చేసుకుంటున్నారు. మార్చి నెలలో ఇప్పటి వరకు వారు నికర కొనుగోళ్లు చేసిన రోజంటూ ఒక్కటి కూడా లేదు.

మార్చి 20 వరకు వారు సుమారు రూ. 90,152 కోట్లను మార్కెట్ నుండి విదేశీ ఇన్వెస్టర్లు వెనక్కి తీసుకున్నారు.ఇరాన్ అమెరికా, ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా ప్రపంచ మార్కెట్లలో వాతావరణం సరిగాలేదు. ఆసియా మార్కెట్లలో 3 శాతం వరకు క్షీణత కనిపించింది. దీని ప్రభావంతో భారత మార్కెట్లు కూడా పడిపోయాయి.

# విచ్ఛిన్నం అవుతున్న విద్యావ్యవస్థ..!?

**“ విలువలు గాలికి వదిలేసి, సంస్కారాన్ని గోడకు తగిలించి, విద్యావ్యవస్థ వ్యవస్థీకృత విధ్వంసం జరగబోతుందా..!? ఇక ఉపాధ్యాయుల పరిస్థితి తలుచుకుంటే అగమ్య గోచరం..!? వచ్చే ఏడాది నుంచి 12వ తరగతి వరకు పాఠశాల చదువుగానే గుర్తించాలన్న రాష్ట్ర ప్రభుత్వ విధానంపై అనేక విమర్శలు.. సాధించుకున్న తెలంగాణలో రేపటి తరం భవిష్యత్తు ప్రశ్నార్ధకమేన..!? వచ్చే ఏడాది నుంచి 12వ తరగతి వరకు సాధారణ తరగతులు గాని పరిగణించాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఆలోచనపై జయభేరి ఎక్స్ క్లూజివ్ గా కౌంటర్ విత్ కదారి శ్రీనివాస్ సంధిస్తున్న సమగ్ర రాజకీయ విశ్లేషణ.... విజ్ఞులు సామాజిక వాదులు పెద్దలు ఒకసారి ఆలోచించండి....**

✍ జయభేరి, హైదరాబాద్ :

**తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఏడాది నుంచి విద్యావ్యవస్థలో కీలక మార్పు తెస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ సాక్షిగా ఆదేశాలు జారీ చేశాడు. అయితే వచ్చే ఏడాది నుంచి ఈ తరగతులు పరిగణించబడుతుందనే ఆలోచనల మధ్య ఎన్నో ప్రశ్నలు, సవాళ్లు సందేహాలు ఉత్పన్నమవుతున్నాయి..!?**



ముఖ్యంగా ప్రస్తుతం 2025, 2026 సంవత్సరంలో పదవ తరగతి పాసై ఇంటర్ చదువుతున్న విద్యార్థులు మొట్టమొదలు వారి జీవితం ప్రశ్నార్థకం అవడం ఖాయం... ఎందుకంటే వచ్చే సంవత్సరం అంటే ఇంటర్ ద్వితీయ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న వాళ్లకి కట్టిన ఫీజులు ఇంటర్ రెండు సంవత్సరాల చదువు వారి సర్టిఫికెట్ల జారీ ఆగమ్య గోచరంగా మారే అవకాశం కనిపిస్తోంది.

ఇక తెలంగాణ రాష్ట్రంలో మండలంలో గ్రామాల పై ఒక్కసారి విశ్లేషణ చేసుకుంటే... ప్రతి మండలంలో 20 నుంచి 30 గ్రామాలు ఉంటాయి. అందులో నాలుగు ఐదు గ్రామాలలో పదవ తరగతి వరకు ఉంటుంది. ఇక అక్కడ వచ్చే ఏడాది నుంచి 12వ తరగతి వరకు విద్యాబోధన చేయాలి అంటే అక్కడ ఉన్న పరిస్థితులు ఏంటి? ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మాయిలకు సంబంధించి బాత్రూములు నీటి వసతి ఇలా ఎన్నో ప్రాథమిక సమస్యలు పట్టొచ్చినట్టుగా కనిపిస్తున్న వాటి పరిష్కారానికి ఏ మాత్రం నోచుకోవడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో బాత్రూములకు తలుపులు ఉంటే నీళ్లు రావు నీళ్లు ఉంటే తలుపులు ఉండవు అన్నీ ఉంటే వాటికి గొల్లాలు అసలే ఉండవు..

నిజానికి 10వ తరగతి నడిపిస్తున్న పాఠశాలలో అనేక ఇబ్బందులు పడుతున్న నేటి తరుణంలో వచ్చే కొత్త ఏడాది నుంచి 12వ తరగతి కూడా విద్యాబోధన చేయాలంటే అక్కడ ఉపాధ్యాయుల శాతం ఎంత!? అక్కడ సామాజిక పరిస్థితి దారుణంగా మారే అవకాశం కనిపిస్తోంది.. విద్య బోధన మాత్రమే కాదు ఆ పాఠశాలల్లో సరైన వాతావరణం ఉండకపోవడం ప్రశ్నార్థకరంగా మారుతుంది. ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండే అవకాశం కల్పిస్తున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్న... అలాగే పదవ తరగతి తరువాత 11 వ తరగతి కూడా నడిపించాలంటే కనీస వసతులు కూడా లేని ఆయా గ్రామాల్లో హైస్కూల్లో పరిస్థితులు ఎలా మార్పు చెందుతాయి!? కనీస మౌలిక వసతుల కల్పన ఎవరు చేయాలి!?

ఇక కాలేజీల విషయానికొస్తే తాలూకా లెవెల్లో ఒక కాలేజీ లేదా రెండు కాలేజీలు ఉండే అవకాశం ఉంది. మనం కేవలం ప్రభుత్వ కాలేజీ ల గురించే మాట్లాడుకుంటున్నాం. తాలూకా లెవెల్లో ఒక కాలేజీ జిల్లా స్థాయిలో ఓ నాలుగు కాలేజీలు ఉండే అవకాశం ఉన్నందున, అక్కడ విద్యార్థుల సంఖ్య 200 పైన పెరిగే అవకాశం ఉంటుంది కాబట్టి విద్యా బోధనకు సరిపడే ఉపాధ్యాయులతో పాటు అక్కడ కనీస వసతులు, మౌలిక వసతులు కల్పించడం కూడా బాధ్యతగా ప్రభుత్వ పెద్దలు దీనిపై ఆలోచించి తగిన చర్య తీసుకోవాలి.

**మరి ముఖ్యంగా ఆలోచించాల్సిన విషయం..**

**ఇది తలుచుకుంటేనే జీవితంపై భయం**

**పుట్టుకొస్తుంది. ఎందుకంటే కన్న పిల్లల కోసం తల్లిదండ్రులు సరైన విద్యా బోధన చేయాలని ఖర్చులకు భయపడకుండా పేరు గల కాలేజీల్లో చేర్పిస్తూ అప్పుల భారం మీద పడుతూ ఎంతోమంది తల్లిదండ్రుల మనోవేదనను మనం ప్రతిరోజు పత్రికల్లో చూస్తూనే ఉన్నాము... ఇక 12వ తరగతి వరకు పిల్లల్ని చదివించాలి అంటే అప్పటికే 15 సంవత్సరాలు దాటిన పిల్లలు 11వ తరగతి 12వ తరగతి అదే పాఠశాలలో చదవడానికి వారి వయస్సు 16 , 17 సంవత్సరాల వరకు రావచ్చు. అలా టీనేజ్ లో ఉన్న మగ పిల్లలను ఆడపిల్లలను ప్రభుత్వ పాఠశాలలో 11వ తరగతి 12వ తరగతి అన్న ఆలోచనతో చదివిస్తున్న నేపథ్యంలో వాళ్ల మానసిక పరిస్థితికి ఎవరు రక్షణ కల్పించాలి? ఒకవైపు సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్ది పిల్లల్లో మానసిక పరిపక్వత రాకముందే వారి చేతిలో చేరవాణితో తమ జీవితాన్ని చదరంగం ఆటగా ఆడేలా తమకు తామే మార్చుకుంటున్నారు. సోషల్ మీడియా పుణ్యమా అని రోజురోజుకు ఎన్నో నేరాలు ఘోరాలు సైబర్ మోసాలు మనం రోజు గమనిస్తూనే ఉన్నాం.. ఇలాంటి తరుణంలో పిల్లల చేతుల్లో చరవాణి లేనిదే విద్య వ్యవస్థ నడవని పరిస్థితుల్లో పిల్లల్ని 18 సంవత్సరాల వరకు ప్రాథమిక పాఠశాల నుంచి హైస్కూల్ వరకు చదివించడం పిల్లల్ని కాపాడుకోవడం తల్లిదండ్రులకు కత్తి మీద సాముల మారబోతుందా..!?**

ఇక 12వ తరగతి చదువువే వారికి డిగ్రీ ఇప్పుడు ప్రస్తుతం మూడు సంవత్సరాలు నడిపిస్తున్న అకాడమిక్ ఇయర్ ఇప్పుడు డిగ్రీ చదివించాలి అంటే ఐదు సంవత్సరాల వరకు పడే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందా!? అలా కల్పిస్తే మాత్రం పిల్లల వయస్సు మీద పడి ప్రమాదకరంగా మారే అవకాశం లేకపోలేదు. డిగ్రీ అయిపోయేసరికి పిల్లలకు 25 ఏళ్లు నిండి ఉంటాయి.. ఆ డిగ్రీ తర్వాత పై చదువులు చదువుకోవాలి అంటే కనీసం 30 సంవత్సరాలు పైనబడి ఉండాల్సిన పరిస్థితి దాపురిస్తుంది. ఇలాగే చదువుకుంటూ పోతే పిల్లల్లో వివాహ సంబంధాలు వివాహ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిని ప్రేమ వివాహాలకు పురిగొల్పే విధంగా అవకాశం కాలం కలిగిస్తుంది... ఎందుకంటే ప్రస్తుత సమకాలీన సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం పడగవిప్పి బుసలు కొడుతున్న నేపథ్యంలో ఒక ఆడపిల్లను 25 సంవత్సరాల వరకు డిగ్రీ పూర్తి చేసే విధంగా విద్యా వ్యవస్థ మారితే గనక ఆ అమ్మాయి మంచిగా చదువుకుంటే వయసు మీద పడుతుంది.



✍ కదారి శ్రీనివాస్
జయభేరి సీనియర్ జర్నలిస్ట్,
98489 62799
కవి రచయిత, గాయకుడు,
తెలంగాణ ఉద్యమకారుడు,
గిడుగు రామ్మూర్తి అవార్డు గ్రహీత

**చదువుకోకుండా ప్రేమ వ్యవహారాన్ని నడిపిస్తే ఆయా కుటుంబాల్లో తల్లిదండ్రుల మానసిక పరిస్థితికి కారణం ఎవరిని చూపించాలి? ఒకరకంగా నిరుద్యోగతను అదుపు చేయడానికి ప్రభుత్వం ఇలాంటి పన్నాగాలను పన్నిన దీనికి ప్రధానంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాల్సి ఉంటుంది... ఇక ప్రైవేటు కాలేజీలో చదివే విద్యార్థుల పరిస్థితి పూర్తిగా ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం లేకపోలేదు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నది తెలంగాణ పౌరుల కోసం అని ఒక వైపు చెబుతూనే ఇంకోవైపు విద్యావ్యవస్థను పూర్తిగా ఇచ్చిందని చేసిన మాజీ ముఖ్యమంత్రి తో సహా నేటి ముఖ్యమంత్రి కూడా ఈ విధ్వంసకర చర్యలో పాలుపంచుకుంటున్న వారు అవుతారా? ఒకవైపు సంస్కారం లేని చదువులు విలువలు గాలికి వదిలేసిన విద్యావ్యవస్థ కనీసం గురువులంటే మర్యాద అభిమానం ప్రేమ పూర్తిగా కరువైపోతున్న నేటి ఆధునిక సమాజంలో ఇంతకంటే విద్యా వ్యవస్థను ఇంకెవరు ఇచ్చిన చేయరేమో... రాష్ట్ర పెద్దలు మేధావులు దీనిపై పూర్తిగా విశ్లేషణ జరపాలి పిల్లల్లో వయస్సు మీద పడిన డిగ్రీ పూర్తవ్వకుండా చదువుకోవాలనుకునే పిల్లలకు వయస్సు మీద పడి అనేక పొరపాట్లకు అవకాశం కల్పించే విధంగా కాలం మారిపోతుంది.. అలాకాకుండా డిగ్రీలోనే చదువు ఆపేసి ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేసే తల్లిదండ్రుల సంఖ్య పెరిగిన పెరగవచ్చు...**

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న నాటి నుండి నేటి వరకు విద్యావ్యవస్థ పూర్తిగా విచ్ఛిన్నమైంది... విధ్వంసకర తప్పిదం 14 ఏండ్ల సంధి పిల్లల భవిష్యత్తు పూర్తిగా సమాధి కాబోతోంది.. ఈ విద్యా వ్యవస్థను ఎవరు బాగు చేయాలి? రాష్ట్ర ప్రభుత్వాలు ఏదో మొక్కుబడిగా బడ్జెట్ ప్రవేశపెట్టిన విద్య వ్యవస్థ గాడిలో పడేది ఎప్పుడు? ఒక రాష్ట్రం యొక్క విద్య వ్యవస్థ సరిగ్గా లేకపోతే ఆ రాష్ట్రంలో విధ్వంసకర పరిస్థితులు యువత ఎదుర్కొని తీవ్రవాదులుగా దొంగలుగా నేరస్తులుగా మారే అవకాశం ఉండదా? దీనికి ప్రధాన సూత్రధారి ఎవరు అంటే ఏం చేద్దాం? ఆలోచించండి మేధావులు విజ్ఞులు దీనిపై చర్చ జరపండి ఒకవేళ నా ఆలోచన తప్పైతే సరైన ఆలోచనకు పురుడు పోయండి... మిమ్మల్ని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నాను.. దీనిపై ఎలాంటి సందేహాలు ఉన్న కచ్చితంగా నాకు వ్యక్తిగతంగా ఫోన్ చేసి మాట్లాడి మీ అభిప్రాయాలు నాతో ముఖాముఖిగా పంచుకోండి.

# పొంచి ఉన్న ఆర్థిక ముప్పు

✍ జయభేరి, న్యూఢిల్లీ, మార్చి 23 :

పశ్చిమాసియాలో గత నెల 28 నుంచి కొనసాగుతోన్న యుద్ధంపై పార్లమెంట్లో ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రసంగం చేశారు. ఈ యుద్ధం కారణంగా ప్రపంచానికి ఆర్థిక మాంద్యం ముప్పు పొంచి ఉందని మోదీ అన్నారు. ఈ యుద్ధం వల్ల ప్రజలకు ఇంధనం, వంట గ్యాస్ కొరత లేకుండా చూస్తున్నట్టు తెలిపారు. హర్మూజ్ జల సంధిని ఇరాన్ నియంత్రించడంతో ట్యాంకర్ల రవాణా నిలిచిపోయిందని, దీంతో ఆయిల్, గ్యాస్కు కొరత ఏర్పడిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.మూడు వారాలుగా కొనసాగుతున్న యుద్ధంతో పశ్చిమాసియాలో పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉందని అన్నారు. ఈ సంఘర్షణ ప్రభావం ప్రపంచంపై ఉందని, భారత్కు ఎన్నో సవాళ్లను తీసుకొచ్చిందని చెప్పారు. గల్ఫ్ దేశాల్లో కోటి మందికిపైగా భారతీయులు ఉన్నారని, యుద్ధంలో చిక్కుకున్న భారతీయ పౌరులను కాపాడటానికి చర్యలు చేపట్టామని మోదీ తెలిపారు. ఇప్పటి వరకూ గల్ఫ్ దేశాల నుంచి 3.75 లక్షల మందిని స్వదేశానికి తీసుకొచ్చినట్టు మోదీ తెలిపారు. అలాగే, ఇరాన్ నుంచి 1,000 మంది క్షేమంగా భారత్ చేరుకున్నారని ప్రధాని పేర్కొన్నారు.గల్ఫ్ దేశాల నుంచి భారత్ గణనీయమైన పరిమాణంలో ముడి చమురు, గ్యాస్ను దిగుమతి చేసుకుంటున్నందున, ఇరాన్ యుద్ధం ఒక ఆందోళనకరమైన పరిస్థితిని సృష్టిస్తోందని తెలిపారు. అయితే, యుద్ధానికి ముందు దేశానికి 13 లక్షల బ్యారెళ్ల చమురు, ఎల్పీజీలో 85 శాతానికి పైగా సరఫరా చేసిన హర్మూజ్ జలసంధిని ఇరాన్ నియంత్రించడంతో ఏర్పడిన అస్థిరతకు భారత్ ప్రభావితమవుతోందని ప్రధానమంత్రి అన్నారుప్రజలకు పెట్రోల్, వంట గ్యాస్ కొరత లేకుండా చూస్తున్నామని, ఎల్పీజీలో 60 శాతం దేశీయంగా ఉత్పత్తి చేస్తున్నామని, 41 దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని మోదీ వివరించారు. రైల్వేల విద్యుదీకరణతో 180 కోట్ల లీటర్ల డీజిల్ ఆదా అయ్యిందని మోదీ పేర్కొన్నారు. భారత్లో పెట్రోల్, డీజిల్కు కొరత లేదని, తగినన్ని నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. 53 లక్షల మెట్రిక్ టన్నుల పెట్రోల్ నిల్వలు ఉన్నట్టు ఈ సందర్భంగా తెలియజే



శారు. ఎటువంటి సంక్షోభాన్నైనా ఎదుర్కోడానికి సిద్ధంగా ఉన్నామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. అంతేకాదు, ఈ యుద్ధాన్ని ఆపేందుకు తన వంతు కృషి చేస్తున్నట్టు చెప్పిన ప్రధాని.. అన్ని దేశాధినేతలతో మాట్లాడుతున్నట్టు చెప్పారు.‘గత 11 ఏళ్లలో మన ఇంధన దిగుమతులను వైవిధ్యభరితం చేశాం... ఇంతకుముందు 27 దేశాల నుంచి దిగుమతి చేసుకునేవాళ్లం.. ఇప్పుడు 41 దేశాల నుంచి ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటున్నాం. మన వద్ద 53 లక్షల మెట్రిక్ టన్నుల వ్యూహాత్మక నిల్వలు ఉన్నాయి. చమురు, గ్యాస్, ఎరువులను రవాణా చేసే ట్యాంకర్లు దేశానికి సురక్షితంగా చేరుకునేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి’ అని ప్రధాని మోదీ లోక్సభకు వివరించారు.హర్మూజ్ నుంచి భారతదేశానికి వచ్చే చమురు, గ్యాస్, ఎరువుల ట్యాంకర్లు అవి ఏ జెండాతో ఉన్నప్పటికీ సురక్షితంగా చేరుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రధాని తెలిపారు. పెట్రోల్ ఇథనాల్ శాతాన్ని పెంచేందుకు ఇప్పటికే కొనసాగుతున్న కార్యక్రమం వల్ల కూడా దేశం ప్రయోజనం పొందుతోందని ప్రధానమంత్రి అన్నారు. దీనివల్ల భారత్ తక్కువ ముడి చమురును కొనుగోలు చేయాల్సి వస్తోందని ఆయన పేర్కొన్నారు. ‘మనం పెట్రోల్లో 20 శాతం ఇథనాల్ కలుపుతాం... అందువల్ల 4.5 కోట్ల బ్యారెళ్ల చమురును దిగుమతి తగ్గింది’ అని ఆయన వివరించారు పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా చూస్తున్నాం. హర్మూజ్ నుంచి మరిన్ని నౌకలు భారత్కు వస్తున్నాయని ప్రధాని మోదీ తెలిపారు. రైల్వేల విద్యుదీకరరణతో 180 కోట్ల డీజిల్ ఆదా అయిందన్నారు. ప్రపంచానికి ఆర్థిక మాంద్యం ముప్పు పొంచి ఉంది. భారత్పై మాంద్యం ప్రభావం లేకుండా చూస్తున్నామని ఆయన అన్నారు

పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని ప్రధాని మోడీ తెలిపారు. అదేవిధంగా గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న వారిని సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చామని పేర్కొన్నారు. గల్ఫ్ దేశాల్లో భారతీయుల భద్రతపై నిరంతరం చర్చలు జరిపామని గుర్తు చేశారు. అక్కడ చదువుకునే మనదేశ పిల్లల భద్రతకు ఇబ్బంది లేకుండా చూశామని అన్నారు. భారత్కు వచ్చే నౌకలన్నీ హర్మూజ్ జలసంధి నుంచే వస్తాయని తెలిపారు. ఈ సంక్షోభ సమయంలో దేశ ప్రజలపై భారం పడకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.

ముడిచమురు, ఎల్పీజీ గతంలో 27 దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని, ఇప్పుడు 41 దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని ప్రధాని మోడీ అన్నారు. దేశంలో ప్రస్తుతం 54 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. ప్రస్తుతం మనకు సరిపడా నిల్వలు ఉన్నాయని; ముడిచమురు, గ్యాస్, ఎరువుల రవాణాకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మన నౌకలు సురక్షితంగా భారత్ చేరేలా జాగ్రత్తలు తీసుకున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం పెట్రోల్లో 20 శాతం ఇథనాల్ కలుపుతున్నామని అన్నారు.ఇక మరోవైపు రైల్వేలో విద్యుదీకరణ వల్ల డీజిల్ వినియోగం బాగా తగ్గిందన్నారు. దేశవ్యాప్తంగా ఈవీ బస్సులు, ఇతర వాహనాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈవీ వాహనాలు భవిష్యత్తులో మరింత పెరిగేలా చర్యలు తీసుకుంటామని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచంలో ఎక్కడ సమస్య వచ్చినా దాని ప్రభావం భారత్పై పడుతోందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఆ ప్రభావం దేశంపై పడకుండా మనం స్వయం సమృద్ధి సాధించాలన్నారు.

# కౌకుంట్లలో తోటకు పుట్టినరోజు వేడుక

- పాలమూరు జిల్లా కౌకుంట్లలో అరుదైన వేడుక
- తోటకు సహకరించిన కూలీలకు కూడా సన్మానించిన తోట యజమాని యేషమోని రాములు

జయభేరి, దేవరకద్ర :

ఎక్కడైనా మనుషులు తమ పుట్టినరోజులు, లేకుంటే తమ పెంపుడు జంతువులు, పశువుల పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడం చాలా చూశాం. కానీ మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని కౌకుంట్లలో సోమవారం ఓ రైతు ఏకంగా తాను వేసిన తోటకు పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ విధంగా తోటకు పుట్టిన రోజు నిర్వహించడం జిల్లాలోనే అరుదైన వేడుక అని చెప్పవచ్చు.కౌకుంట్ల గ్రామానికి చెందిన ఆదర్శ రైతు యేషమోని రాములుకు వ్యవసాయంపై మక్కువ ఎక్కువ. ఏ పంట పండించిన, తోటవేసిన ఎంతో జాగ్రత్తతో, ప్రేమతో సేద్యం చేస్తారు. అందులో భాగంగానే తన వ్యవసాయ పొలంలో వేసిన డ్రాగన్ తోట ప్రారంభించి ఏడాది అవుతున్న సందర్భంగా ఈ పుట్టినరోజు వేడుకను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా తన పొలం తోట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ తోటలో పనిచేస్తున్న కూలీలను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. సేంద్రీయ పద్ధతిలో పండించిన పండ్లను, పాయసాన్ని ప్రసాదంగా వేడుకకు హాజరైన అందరికీ పంచిపెట్టారు. తోట వద్ద జరిగిన పుట్టినరోజు వేడుకలకు ఎంపీడీవో శివప్రసాద్, ఈసీ ఏపీఓ రమేష్, టెక్నికల్ అసిస్టెంట్ కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ లింగేష్ తదితరులు పాల్గొని రైతు కృషిని అభినందించారు. తన తోట పెరుగుదలలో కుటుంబ సభ్యులతో పాటు కూలీల శ్రమ కూడా ఉందని అందుకే తోట ప్రారంభించి ఏడాది అవుతున్న సందర్భంగా వారిని సన్మానించినట్లు ఆదర్శ రైతు రాములు తెలిపారు. రసాయనిక ఎరువులు లేకుండా సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించేందుకు మరికొంతమంది రైతులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. తోటవద్ద పూజారి కృష్ణమూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించగా కుటుంబ సభ్యులు ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు.





# యాదగిరిగుట్టలో 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన

- స్థానిక సంస్థల అదనపు జిల్లా కలెక్టర్ భాస్కర్ రావు

జయభేరి, యాదగిరిగుట్ట, మార్చి 23 :

పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు జిల్లా కలెక్టర్ భాస్కర్ రావు సూచించారు. సోమవారం యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా కలెక్టర్ పరీక్షా కేంద్రంలో నిర్వహణ ఏర్పాట్లు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో తాగునీరు, విద్యుత్,ఫ్యాన్లు తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి పరీక్ష పూర్తయిన తర్వాత పోలీస్ బందోబస్తుతో పరీక్ష పేపర్లను జాగ్రత్తగా తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనపై ప్రజల సంతోషం

- సీఎం రేవంత్ కు ప్రభుత్వ విప్ లు బీర్ల అయిలయ్య, ఆది శ్రీనివాస్, చింతకుంట విజయ రమణా రావు, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, వేముల వీరేశం,అద్ధంకి దయాకర్, బల్మూరి వెంకట్ ధన్యవాదాలు

జయభేరి, యాదగిరిగుట్ట :



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రభుత్వ విప్ లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర రైతుల పక్షాన సామూహికంగా పుష్పగుచ్ఛం అందజేసి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రరైతాంగానికి పెట్టుబడి సాయం రైతు భరోసా నిధులను విడుదల చేశారు. సిద్ధిపేట జిల్లా నర్మెట్టలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో మీట నొక్కి నిధులను విడుదల చేశారు. రైతుల ఖాతాల్లో నిధులు జమ కావడంతో రైతులంతా సంతోషం వ్యక్తం చేశారు. 45 రోజుల్లోగా 9 వేల కోట్ల రూపాయలు రైతులందరి ఖాతాల్లో నిధులు చేరిపోతాయని ప్రకటించడంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ లు బీర్ల అయిలయ్య, ఆది శ్రీనివాస్, చింతకుంట విజయ రమణా రావు, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, వేముల వీరేశం, అద్ధంకి దయాకర్, బల్మూరి వెంకట్, ఎమ్మెల్యేలు దయాకర్, బాలు నాయక్ మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ లు,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాస్ రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, శాసన మండలి విప్ లు అద్ధంకి దయాకర్, బల్మూర్ వెంకట్, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, దయాకర్ తదితరులు సీఎం రేవంత్ రెడ్డిలను కలిసిన వారిలో ఉన్నారు.



# ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడుకి రాజమూరి శ్రీను ఘన సన్మానం

జయభేరి, దేవరకద్ర :

ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు వీర్లపల్లి శంకర్ ను సోమవారం మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర కు చెందిన టి పి సి సి ఓబీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ రాజమూరి శ్రీనివాసులు ఘనంగా సన్మానించారు. టిపిసిసి ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా వీర్లపల్లి శంకర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని గాంధీభవన్ లో ఆయనను రాజమూరి శ్రీనివాసులు శాలువా కప్పి, పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజమూరి శ్రీను మాట్లాడుతూ వీర్లపల్లి శంకర్ కు పదవి రావడం పై ఆయన హర్షం వ్యక్తపరిచారు.

# హెల్మెట్ ధారణపై స్పెషల్ డ్రైవ్ చేసిన యాదగిరిగుట్ట ట్రాఫిక్ సిఐ కృష్ణ

- 36 మందికి హెల్మెట్లు కొనిపించారు
- 44 మందికి జరిమానా విధించారు



జయభేరి, యాదగిరిగుట్ట, మార్చి 23:

యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా సోమవారం యాదగిరిగుట్ట ట్రాఫిక్ పిఎస్ పరిధిలో వంగపల్లి,పెద్ద కందుకూరు, ఆలేరు,మోటకొండూరు పరిధిలో హెల్మెట్ లేకుండా నేషనల్ హైవే 163... హైవే ఎక్కే వాహనాలకు స్పెషల్ గా కౌన్సిలింగ్ చేయించి, అవసరమైన వాళ్లకి హెల్మెట్ కొనిపించి,హెల్మెట్ ధరించని వాళ్లకు జరిమానాలు విధించారు. వరంగల్ హైవే మీద టూ వీలర్స్ వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని లేని యెడల ఇక మీదట కచ్చితంగా ఫైన్లు విధించడం జరుగుతుందని యాదగిరిగుట్ట ట్రాఫిక్ సిఐ ఎలగొండ కృష్ణ తెలిపారు. ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్ ధరించడం వల్ల తలకు గాయాల తీవ్రత తగ్గుతుందని హాస్పటల్లో అయ్యే బిల్లు కూడా తగ్గుతుందని అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట ట్రాఫిక్ పిఎస్ పరిధిలో 36 హెల్మెట్లు కొనిపించారు. అదేవిధంగా హెల్మెట్ ధరించని వాహనదారులకు 44 చలానా విధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ట్రాఫిక్ ఎస్ఐ దేవేందర్,ఆర్ఎస్ఐ రాజు, కానిస్టేబుళ్లు సురేష్,నితిన్, సైదులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- ముగ్గురు అరెస్ట్ నలుగురు పరారీనగదు, మొబైల్ ఫోన్లు, బైకులు స్వాధీనం

జయభేరి, కోటపల్లి :




కోటపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారంతో సోమవారం కోటపల్లి ఎస్సై శ్రీ రాజశేఖర్ సిబ్బందితో కలిసి రాంపూర్ శివారులో తనిఖీలు చేపట్టగా, అక్కడ ఏడుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు గుర్తించారు. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన నలుగురు వ్యక్తులు పోలీసులను గమనించి అక్కడి నుంచి పారిపోయారు. అరెస్టయిన నిందితుల వద్ద నుంచి నగదు రూ.4,050/, మొబైల్ ఫోన్లు 04, ద్విచక్ర వాహనాలు 03 స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితులు జనగాం మల్లేష్, మనుమల్ల అనిల్, గోగు నాగరాజు పరారీలో ఉన్న నిందితులు గోగు రాజేందర్, గోగు సత్తన్న, కుంతి పోషం, మనుమల్ల వినోద్‌గా గుర్తించారు. నిందితులపై కేసు నమోదు చేసి గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ, పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలో అక్రమ, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడిలో కోటపల్లి హెడ్ కానిస్టేబుల్ బుజ్జిబాబు, టీజీఎస్పీ కానిస్టేబుళ్లు రాంప్రసాద్, సతీష్, సందీప్, రాజ్‌కుమార్, నరేష్ పాల్గొన్నారు.

# అభయ హస్తం మేనిపెస్టో పేరుతో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను మోసం

- శాసన మండలిలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి




జయభేరి, షాద్ నగర్, మార్చి 23 :

2023 అసెంబ్లీ ఎన్నికలలో అభయ హస్తం పేరుతో మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ పొందుపరిచిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల గౌరవ వేతనం,పెన్షన్ల పంచాయతీ వ్యవస్థ గురించి శాసనమండలిలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన గళాన్ని వినిపించారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసనమండలిలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లకు నెలకు 1500 గౌరవ వేతనం,సర్పంచులకు,ఎంపిటిసిలకు 6500 నుండి మరియు జడ్పిటిసిలకు ఎంపిపిలకు 13000 నుండి గౌరవ వేతనం పెంచుతామని,అంతేకాకుండా మాజీ సర్పంచులకు,ఎంపిటిసిలకు జడ్పిటిసిలకు పెన్షన్ కూడా అందిస్తామని అభయ హస్తం మేనిఫెస్టోలో 2023లో కాంగ్రెస్ పార్టీ పొందుపరిచి అధికారంలోకి వచ్చిన అనంతరం ఇచ్చిన హామీలను తప్పారని కాంగ్రెస్ ప్రభుత్వానికి శాసనసభలో గుర్తు చేశారు ఉమ్మడి పాలమూరు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. అలాగే గ్రామ పంచాయతీ కరోబార్లను జూనియర్ సెక్రెటరీలుగా గుర్తించి గౌరవ వేతనం ఇవ్వాలని,పంచాయతీ సిబ్బందికి నేరుగా రాష్ట్ర ప్రభుత్వమే వేతనం చెల్లించాలని తెలిపారు.ఈ సందర్భంగా మేనిఫెస్టోలో 25వ పేజీలో పొందుపరిచిన హామీలను తప్పకుండా నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని దానికి అనుగుణంగానే స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ఇచ్చిన హామీలను ఎప్పటిలోగా అమలు చేస్తారో తెలియజేయాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి శాసన మండలిలో మండలిలో సంబంధిత మంత్రిని కోరారు.

# గెలుపు, ఓటములు సహజం

- రాబోయే కాలం మనదే
- దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



జయభేరి, దేవరకద్ర :

గెలుపు ఓటములు సహజమని, గెలుపు కోసం చివరి వరకు పోరాడి ఓటమి చెందిన వారందరినీ అభినందిస్తున్నానని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని భూత్పూర్ మున్సిపల్ కేంద్రంలో సోమవారం సాయంత్రం బి ఆర్ ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడిపోయిన సంధ్యా రెడ్యానాయక్ ను ఆల వెంకటేశ్వర్ రెడ్డి పరామర్శించి మనోధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి చెందిన వారందరూ ధైర్యం కోల్పోకుండా, అదే స్ఫూర్తితో పని ~~చేయాలన్నారు. రాబోయే కాలం మనదేనని ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆయనకు~~ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమాద బీమా తక్షణమే అమలు చేయాలి

- గిగ్ కార్మికులకు సంరక్షణకు చట్టాలు తెలంగాణ రాష్ట్ర సర్కార్ కు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వినతి

జయభేరి, యాదగిరిగుట్ట :



గిగ్ వర్కర్ల సంక్షేమానికి తగు విధానాలు రూపొందించాలని..సామాజిక భద్రత సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సాంకేతిక విప్లవం నేపథ్యంలో ఉద్భవించిన గిగ్ ఎకానమీలో పనిచేస్తున్న వేలాది మంది కార్మికుల సంక్షేమంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని... తదితర సంక్షేమ కార్యక్రమాల రూపకల్పన,అమలుపై బీర్ల అయిలయ్య శాసనసభ సమావేశాలలో సోమవారం ప్రస్తావించారు. ఉబర్, ఓలా, స్విగ్గి, జొమోటో వంటి ప్లాట్ ఫారమ్ ద్వారా సేవలు అందిస్తున్న యువత నేడు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా ప్రజల అవసరాలను తీర్చడంలో గిగ్ వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారు. వీరికి సరైన ఉద్యోగ భద్రత లేదు. ప్రమాదాలు జరిగినప్పుడు ఆదుకునే నాథుడు లేక అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి అని ఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు.

**ప్రమాద బీమా పథకాల అమలు**

ఆరోగ్య బీమా, పెన్షన్, ప్రమాద బీమా వంటి కనీస సామాజిక భద్రతా సౌకర్యాలు వీరికి గిగ్ కార్మికులకు అందడం లేదు. గిగ్ వర్కర్లను కేవలం భాగస్వాములు పార్టనర్స్ గానే చూడకుండా, వారిని కార్మికులుగా గుర్తించి ప్రత్యేక విధానాలను రూపొందించాలి. వారికి వర్తించేలా ప్రమాద బీమా, ఆరోగ్య బీమా పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి. సమాజంలో అంతర్భాగంగా ఉన్న ఈ అసంఘటిత రంగ కార్మికుల కష్టాన్ని గుర్తించి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి ఉజ్వల భవిష్యత్తు కోసం సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని ఆశిస్తున్నామని బీర్ల ఐలయ్య అన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ విగ్రహావిష్కరణ

- విప్లవ వీరుల ఆశయ సాధన కోసం యువత ముందుకు రావాలి
- ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర్

**జయభేరి, షాద్ నగర్, మార్చి 23 :**




భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహావీరులు భగత్ సింగ్, రాజుగురు, సుఖదేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా షాద్‌నగర్‌లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా భగత్ సింగ్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరై విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం నిర్వహించిన సభలో వారు ముఖ్య వక్తలుగా ప్రసంగించారు.వక్తలు తమ ప్రసంగాల్లో భగత్ సింగ్, రాజుగురు, సుఖదేవ్‌లు కేవలం బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరులు మాత్రమే కాకుండా, సమాజంలో సమానత్వం, శోషణ రహిత వ్యవస్థ కోసం పోరాడిన గొప్ప విప్లవకారులని పేర్కొన్నారు. వారు భారత స్వాతంత్ర్య పోరాటానికి కొత్త దిశను చూపుతూ యువతలో ఆలోచనా స్వేచ్ఛ, ధైర్యం, త్యాగస్ఫూర్తిని నింపారని అన్నారు.భగత్ సింగ్ తన రచనలు, ప్రసంగాల ద్వారా సామాజిక అసమానతలు, కుల వివక్ష, ఆర్థిక దోపిడీపై తీవ్రంగా స్పందించారని, ఆయన కలలుగన్న సమాజం శోషణలేని సమాజమని వక్తలు వివరించారు.

నేటి పరిస్థితుల్లో దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, విద్యా రంగంపై తగ్గుతున్న నిధులు, ప్రజా రంగ సంస్థల ప్రైవేటీకరణ, సామాజిక అసమానతలు, ఇవి భగత్ సింగ్ భావజాలానికి విరుద్ధమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వక్తలు ప్రభుత్వాలపై విమర్శలు గుప్పిస్తూ విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో ప్రజలకు హక్కులుగా అందాల్సిన సేవలను నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. యువత భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో భగత్ సింగ్ చూపిన మార్గంలోనే యువత పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు మాట్లాడుతూ.... విద్యారంగాన్ని రక్షించడానికి విద్యార్థి ఉద్యమాలు బలోపేతం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ప్రజా ఉద్యమాల ద్వారానే హక్కులు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర్ మాట్లాడుతూ భగత్ సింగ్ భావజాలం కేవలం చరిత్ర పాఠాల్లో కాకుండా నేటి సమాజంలో కూడా ఆచరణలో ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థులు, యువజనులు విమర్శనాత్మక ఆలోచనతో సమాజ సమస్యలను అర్థం చేసుకుని పోరాటాలకు నాయకత్వం వహించాలని సూచించారు. కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం వెంకటప్ప మాట్లాడుతూ...నాడు తెల్ల దొరలకు వ్యతిరేకంగా అమరులు భగత్ సింగ్ రాజు గురు సుఖ్ దేవ్ పోరాడుతూ అతి చిన్న వయసులో ఉరి కొయ్యలని ముద్దాడితే నేటి పాలకులు మళ్లీ విదేశీ గుత్త పెట్టుబడిదారులకు దాసోహం అవుతూ ఆర్థిక సంపదను దోచిపెట్టూడే కాకుండా దేశ సార్వభౌమత్వాన్ని కూడా అమెరికా లాంటి దేశాలకు తాకట్టు పెట్టుకున్న సందర్భంలో యువత భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడి దేశ సార్వభౌమత్వాన్ని కాపాడాలని చెప్పడం జరిగింది.

ఈ కార్యక్రమంలో స్థానిక విద్యార్థి సంఘాలు యువజన సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు కార్మిక సంఘాలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమము జె వి వి కురుమయ్య అధ్యక్షతన జరిగింది కార్యక్రమంలో ఫరూక్నగర్ మండల విద్యాధికారి శ్రీ టీ మనోహర్, జె వి వి రాష్ట్ర కార్యదర్శి పి వెంకటరమణ , సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రాజు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్ నర్సింలు జేఏసీ నాయకులు జనార్దన్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్,టీ జి ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్ ,జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్‌నాయక్, యువసత్తా లక్ష్మణ్ కుమార్, సిఐటియు నాయకులు చంద్రమౌళి, ఐద్వా లక్ష్మి , వివిధ ప్రజా సంఘాలు నాయకులు మహమ్మద్ బాబు కావాలి రాజు అదిల్, చరణ్,బబ్లు, అజయ్ రెడ్డి, చెర్రీ యశ్వంత్ డిగ్రీ కళాశాల విద్యార్థులు అధిక మొత్తంలో పాల్గొని సభను విజయవంతం చేశారు.



## నక్కపల్లి సీఎం సభకు తరలివెళ్లిన పరవాడ గ్రామ నాయకులు

**జయభేరి, పరవాడ:**

అనకాపల్లి జిల్లా నక్కపల్లి లో దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ అయినటువంటి ఆర్సెలార్ మిట్టల్ _ నిప్పాన్ స్టీల్ ఇండియా ప్లాంట్ కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భూమి పూజ కార్యక్రమానికి విచ్చేయుచున్న సందర్భంగా పరవాడ గ్రామం నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు వర్రి చంద్రశేఖర్, గ్రామ తెలుగు యువత అధ్యక్షులు గండి మహేష్, పైలా సత్యనారాయణ,డ్వాక్రా మహిళలు,బిఎల్ఓలు,వీఆర్వోలు & తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొనడం జరిగింది.

## షాహిద్ భగత్ సింగ్ రాజ్ గురు, సుగుదేవ్ 95వ వర్ధంతి వేడుకలు



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని కౌకుంట్ల మండల కేంద్రంలో సోమవారం షాహిద్ భగత్ సింగ్ రాజ్గురు సుగుదేవ్ 95వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షాహిద్ భగత్ సింగ్ రాజ్ గురు సుగుదేవ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ వర్ధంతికి సాంబశివుడు అధ్యక్షత వహించగా, ముఖ్య వక్తగా సిహెచ్ రామచందర్ వ్యవహరించారు. అలాగే ఈ కార్యక్రమానికి కొండారెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాలచందర్ గౌడ్ మాట్లాడుతూ ఈ దేశంలో విప్లవానికి వ్యతిరేకంగా కొన్ని అధికారపక్ష శక్తులు ముందుకొస్తున్నాయన్నారు. దీనిని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా ప్రపంచవ్యాప్తంగా అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం పేరుతో దాడి చేస్తున్నారని, దీనికి మద్దతుగా భారత ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించడం వల్ల భారతదేశంలోని కార్మిక కర్షక పేద ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లు తుందన్నారు. కావున ఈ యుద్ధాన్ని విరమించుకోవాలని, శాంతి నెలకొల్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఓబీసీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్



**జయభేరి, షాద్ నగర్, మార్చి 23 :**

తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో కీలక ఘట్టంగా షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ఓబీసీ విభాగం చైర్మన్‌గా తన పదవి బాధ్యతలను అధికారికంగా స్వీకరించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, సమక్షంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ... ఓబీసీ వర్గాల అభివృద్ధి కోసం తాను మరింత కృషి చేస్తానని, సామాజిక న్యాయం సాధనలో ముందుండి పనిచేస్తానని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఓబీసీ సమాజానికి అవకాశాలు పెంపొందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్, మాట్లాడుతూ..... వీర్లపల్లి శంకర్ నాయకత్వంలో ఓబీసీ విభాగం మరింత బలోపేతం అవుతుందని, ఆయనకు ఈ బాధ్యతలు తగినవేనని అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని వీర్లపల్లి శంకర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## అర్హులైన పేద ప్రజలందరికీ న్యాయం జరగాలి

- అర్హులైన పేద ప్రజలందరికీ ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి.. సిపిఐ

**జయభేరి, తుర్కపల్లి, మార్చ్ 23 :**

అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లెం కృష్ణ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని భారత కమ్యూనిస్టు కార్యాలయంలో మండల కార్యవర్గ సమావేశాన్ని గుంటుపల్లి సత్తయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి పేదలందర్నీ గుర్తించి వారందరికీ ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అన్నారు. తుర్కపల్లి రెండు జిల్లాల సరిహద్దు ఉండటం వలన ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ మండలం పరిసర ప్రాంతాల్లో పరిశ్రమలు నెలకొల్పి ఈ ప్రాంతంలో చదువుకొని ఉద్యోగాలు రాక ఉన్నటువంటి నిరుద్యోగులందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు పేరు బోయిన బంగారి, మండల కార్యదర్శి సిల్వర్ దుర్గయ్య, కలకుంట్ల సత్యనారాయణ, బొట్టు భూమయ్య, వల్లపు భగవంత్, డొంకెని మల్లయ్య, జిన్న రజిత, కొండ అంజయ్య, సిల్వర్ స్వరూప పాల్గొన్నారు.



## ఉప్పల్, బాగయత్ లో బైక్ ను ఢీకొన్న టిప్పర్ వాహనం

- నాగోల్ కు చెందిన తుమ్మ శారద(46) అక్కడికక్కడే మృతి..

**జయభేరి, మేడ్చల్ :**

ఉప్పల్ ఏసియన్ థియేటర్ నుండి నాగోల్ వైపు మహిళ బైక్ పై వెళ్తుండగా ఉప్పల్ బాగాయత్ లో బాలాజీ వైన్స్ సమీపంలో టిప్పర్ వాహనండ్రైవర్ నిర్లక్ష్యంగా అతివేగంగా వాహనం నడిపి ఆమె వాహనాన్ని వెనక నుండి ఢీకొట్టాడు. దీంతో ఆమె కింద పడిపోయి అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలు తుమ్మల శారద (46). సమాచారం అందుకున్న ఉప్పల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు.

## గెలుపొందిన జట్టుకు ప్రథమ బహుమతి సిల్డ్ అందజేసిన వడ్త్య రమేష్ నాయక్

**జయభేరి, కొండమల్లేపల్లి :**

దేవరకొండ నియోజకవర్గం లో ఉమ్మడి జిల్లా క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన జట్టుకు ప్రథమ బహుమతి సిల్డ్ ను BRS దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్‌నాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యం. రామకృష్ణ జాగ్రూ బావోజీ,రజిని,కోటేష్‌నాయక్ ఆర్గనైజర్ జట్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నీటిని పొదుపుగా వాడుకోవాలి

- సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్




**జయభేరి, దేవరకొండ :**

వేసవికాలంలో ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలి అని దేవరకొండ మండలం మైనంపల్లి సర్పంచ్ , దేవరకొండ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన గ్రామసభలో మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని అన్నారు ఈసమావేశంలో ఉప సర్పంచ్ లాలు పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్ వార్డు సభ్యులు కొర్ర లక్ష్మి ప్రశాంత్, కొర్ర సునీత బద్దు,పులిజల సంతోష వెంకట్, కొర్ర కిషన్, ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్ బుజ్జి,కలమ్మ,ANM విజయ, ఆశ కార్యకర్త ధనమ్మ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## మీడియా పేరుతో మోసం..

- మోసగాళ్లను అరెస్టు చేసిన షాద్ నగర్ పోలీసులు
- వివరాలు వెల్లడించిన ఎసిపి లక్ష్మీనారాయణ

**జయభేరి, షాద్ నగర్, మార్చి 23 :**




మీడియా పేరుతో ఘరానా మోసం చేసి వసూళ్లకు పాల్పడిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసిన షాద్ నగర్ పోలీసులు. వివరాలు వెల్లడించిన ఎసిపి లక్ష్మీనారాయణ... తేదీ 22 మార్చి సాయంత్రం సుమారు 4:00 గంటల సమయంలో గంగా భూయాన్ అనే టిప్పర్ డ్రైవర్ షాద్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు వివరాలు ప్రకారం... అదే రోజున విట్యాల గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 200లో ఉన్న పొలం గట్టును చదును చేయమని ఆ భూమి యజమాని కిషన్ నాయక్ కోరగా, గంగా భూయాన్ ఆ భూమిని చదును చేసి వచ్చిన మట్టిని తన టిప్పర్ వాహనం నంబర్ TS07UL3031లో షాద్ నగర్‌కు తరలిస్తూ వస్తున్నాడు. ఈ క్రమంలో పీర్లగూడెం గేట్ వద్ద నలుగురు వ్యక్తులు రెండు టూ వీలర్ వాహనాలపై వచ్చి టిప్పర్ వాహనాన్ని అడ్డగించారు. తాము ప్రెస్ రిపోర్టర్లు అని చెప్పుకుంటూ, 20,000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబ్బులు ఇవ్వకపోతే టిప్పర్‌ను సీజ్ చేస్తామని బెదిరించారు. అంతటితో ఆగకుండా డ్రైవర్ వద్ద ఉన్న రూ.5,500 నగదును బలవంతంగా తీసుకున్నారు. ఇంకా డబ్బులు కావాలని, డ్రైవర్ వద్ద లేకపోవడంతో అతని ఓనర్‌కు ఫోన్ చేసి 20,000 రూపాయలను తమ ఫోన్ నెంబర్‌కు పంపించాలని ఒత్తిడి చేశారు. డబ్బులు పంపడంలో ఆలస్యం కావడంతో అనుమానం వస్తుందని భావించి, వారు టిప్పర్‌లో ఉన్న మట్టిని విట్యాల గ్రామంలోనే అన్‌లోడ్ చేయించి, అనంతరం టిప్పర్ వాహనాన్ని డ్రైవర్‌ను అక్కడే వదిలిపెట్టి వెళ్లిపోయారు. ఈ ఫిర్యాదుపై షాద్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో ఆ నలుగురు వ్యక్తులు 1. వొగ్గుల రాజు యాదవ్, నివాసం: విట్యాల గ్రామం. 2. ఆకులమోని జగన్, నివాసం: పీర్లగూడెం గ్రామం. 3. బోయ శ్రీశైలం, నివాసం: గంగాధర్‌పల్లి గ్రామం. 4. గడియ రాఘవేంద్ర గౌడ్, నివాసం: విట్యాల గ్రామం అని గుర్తించారు. వీరిలో ఎవరూ ప్రెస్ రిపోర్టర్లు కాదని కూడా పోలీసులు నిర్ధారించారు. ఈ విషయంపై షాద్ నగర్ పోలీసులు వెంటనే స్పందించి నిందితులను పట్టుకున్నారని తెలిపారు. చట్టప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎసిపి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

## సోషల్ మీడియా ముసుగులో బ్లాక్ మెయిలింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

- టీయూడబ్ల్యూజే (ఐజేయు) డిమాండ్

**జయభేరి, షాద్ నగర్, మార్చి 23 :**



జర్నలిస్టుల పేరుతో సోషల్ మీడియా వేదికగా బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడుతున్న వారిపై పోలీసులు నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు డిమాండ్ చేశారు. షాద్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో టీయూడబ్ల్యూజే (ఐజేయు) షాద్‌నగర్ డివిజన్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు బూర్గుల ఫణీంద్ర, ఉపాధ్యక్షుడు మల్లికార్జున్ నాయక్, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఇలియాజ్, సంయుక్త కార్యదర్శి అల్వాల దర్శన్ గౌడ్, కార్యవర్గ సభ్యులు మహమ్మద్ సమీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు బూర్గుల ఫణీంద్ర మాట్లాడుతూ....ఇటీవల కొంతమంది సోషల్ మీడియా ముసుగులో మోసాలకు పాల్పడుతూ, జర్నలిస్టుల పేరును దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. ఇలాంటి వ్యక్తులను గుర్తించి వారిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సోషల్ మీడియాలో బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడుతున్న వారి వల్ల నిజాయితీగా పనిచేస్తున్న విలేకరులకు చెడ్డపేరు వస్తోందని పేర్కొన్నారు. అందువల్ల డిసిపి, ఏసిపి, సీఐ, ఎస్ఐ స్థాయి అధికారులు ప్రత్యేక నిఘా పెట్టి, ఇటువంటి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని విజ్ఞప్తి చేశారు. సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ఈ తరహా అక్రమాలపై పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**జయభేరి, ఆదిలాబాద్, మార్చి 23 :**

ప్రజావాణి పోర్టల్ లో నమోదైన ఫిర్యాదులను నెల రోజుల్లోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిష అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల అర్జీలను ఆయన స్వయంగా స్వీకరించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సామాజిక భద్రతా పెన్షన్లు, ఉపాధి హామీ పనులు, భూభారతి సమస్యలు తదితర అంశాలకు సంబంధించి మొత్తం 93 అర్జీలు రావడం జరిగిందని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారుల సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా అందే ఫిర్యాదులను 30 రోజుల్లోపు పరిష్కరించాలని, మండల స్థాయిలో ఎంపిడిఓలు, ఇతర అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి, యాక్షన్ టేకెన్ రిపోర్ట్‌లను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు.

పదేపదే ఒకే సమస్యపై ఫిర్యాదులు రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని, అప్పీల్ కేసులను రెండు మూడు రోజుల్లోనే పరిష్కరించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు అందించే భోజన నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, కొత్త మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్ సకాలంలో అందించాలని, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. బియ్యంలో పురుగులు వచ్చినట్లైతే సరఫరాదారుల నుంచి సరుకులను తిరిగి పంపించి, నాణ్యమైనవి తెప్పించాలని ఆదేశించారు. పెంచిన రేట్ల ప్రకారం సరుకుల సరఫరా సక్రమంగా ఉండాలని, ప్రత్యేక అధికారులు వారానికి కనీసం రెండుసార్లు హాస్టళ్లను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని స్పష్టం చేశారు.

# గొల్లగుంట ముస్లిం స్మశానవాటికలో ప్రహరీ నిర్మాణం

**ప్రహరీ పనులు పరిశీలించిన సర్పంచ్ మోటూరు**

**జయభేరి, పరవాడ:**

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం రావాడ గ్రామ పంచాయతీ పరిధిలోని గొల్లగుంట ముస్లిం స్మశానవాటికలో కొనసాగుతున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులను సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నిర్మాణం నాణ్యతతో పాటు నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్, అధికారులకు సూచించారు. స్మశానవాటికకు సరైన రక్షణ లేకపోవడంతో అనేక సంవత్సరాలుగా గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తుండగా, ఈ సమస్యను పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు. స్మశానవాటిక ఉన్న స్థలం గొల్లగుంట గ్రామానికి ఆనుకుని ఉన్న అచ్యుతాపురం మండలం, నునపర్తి పంచాయతీ, నడింపల్లి రెవిన్యూ పరిధిలో సర్వే నెం.2లో ఉండటంతో, యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌తో సంప్రదించి ప్రహరీ నిర్మాణానికి చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యేల సహకారంతో స్థానిక సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు పంచాయతీ సాధారణ నిధులతో నిర్మాణ పనులు ప్రారంభించారు. రూ.20 లక్షల అంచనా వ్యయంతో ఈ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. పనులు పూర్తయిన తర్వాత స్మశానవాటికకు రక్షణ కలగడంతో పాటు పరిశుభ్రత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఈ ప్రహరీ నిర్మాణానికి సహకరించిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, నునపర్తి పంచాయతీ సర్పంచ్ సిహెచ్. అనురాధలకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి స్పందించిన ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు షేక్ ఆలీ, కాంట్రాక్టర్ డి.సంజీవరావు, గ్రామ పెద్దలు జలీల్, ఖాసీం, మాజీ వార్డు సభ్యుడు మౌలాలి, మేస్త్రి షేక్ ఆలీ, జాకీర్ హుస్సేన్, హిమాం హుస్సేన్, బదురుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ పోరాటాల స్ఫూర్తితో ప్రజాసేవకు అంకితమవ్వాలి



**జయభేరి, తుర్కపల్లి, మార్చ్ 23 :**

భగత్ సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 23 1931 సంవత్సరంలో భగత్ సింగ్ ,రాజ్ గురు సుఖదేవులు తమ ప్రాణాలను దేశం కోసం కృణప్రాయంగా అర్పించిన రోజు అని అన్నారు. అంతరాలు, విపక్షాలు లేని శ్రమ దోపిడీ లేని సమ సమాజం కావాలని పోరాడి ఉరికొయ్యలకు బలైన విప్లవ వీర కిశోరాలు వారు నిజమైన దేశభక్తులని అన్నారు. నిజమైన స్వతంత్రం అంటే కేవలం బ్రిటిష్ పాలకులు వెళ్లిపోవడమే కాదు సామాన్యుడు కార్మికుడు రైతులు ప్రతి ఒక్కరూ దోపిడీకి గురి కాకుండా జీవించగలగడమని అని నమ్మిన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొక్కొండ లింగయ్య, తలారి మాతయ్య, ఆవుల కలమ్మ, సిఐటియు నాయకులు ఆంజనేయులు పాల్గొన్నారు.

# దుర్గ మాంబ అమ్మవారిని దర్శించుకున్న బొద్దాపువానిపాలెం గ్రామ నాయకులు



**జయభేరి, పరవాడ:**

పరవాడ మండలం ఈ బోనంగి గ్రామపంచాయతీ పరిధిలోని బొద్దపువానిపాలెంలో వెలసిన శ్రీ దుర్గ మాంబ ఆలయం 3వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం వేకువజామున నుండి గ్రామ ప్రజలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు ఆలయానికి విచ్చేసి శ్రీ దుర్గ మాంబ అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు అమ్మవారిని దర్శించుకొన్నవారిలో పరవాడ మండలం జనసేన అధ్యక్షుడు, ఈ బోనంగి గ్రామ సర్పంచ్ బొద్దపు శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ నాయకులు చందక గోవిందరాజులు, దోమరోతి నాగేశ్వర రావు, విశాఖ జిల్లా ఐన్టియూసి నాయుకులు మంత్రి గిరిప్రసాద్, బొద్ధపు బాలాజీ నాయుడు, చందక మురళీకృష్ణ, మత్తుర్తి శ్రీనివాసరావు, దామురోతి నరసింగరావు, యురోతి రమేష్. తదితరులు ఉన్నారు. ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు సహా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి కుటుంబ సౌఖ్యం, గ్రామాభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ వార్షికోత్సవ వేడుకలు భక్తుల సమక్షంలో ఘనంగా కొనసాగాయి.



# 27 సిలిండర్ల పట్టివేత

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణములోని, చికెన్ సెంటర్లు, హోటల్స్ బేకరీల లో డొమెస్టిక్ సిలిండర్స్ అక్రమముగా వినియోగిస్తున్న వారిపై సివిల్ సప్లయ్ Enforcement Team దాడులు నిర్వహించి వారి నుండి 27 సిలిండర్లలో (3 full, 24 Empty Cylinders) లలో HP Gas గోదాములో భద్రత నిమిత్తము అప్పగించనైనది ఇట్టి తనిఖీలో ఈ దాడులలో పాల్గొన్నారు.

# హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి భూమిని బహుకరించడం అభినందనీయం



**జయభేరి, తుర్కపల్లి, మార్చ్ 23 :**

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి నాలుగు గుంటల భూమిని బహూకరించడం అభినందనీయమని సర్పంచ్ బులి వీరన్న అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి మునుముందు మరింత చేయూతనివ్వాలని గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని అన్నారు. గ్రామంలో నిర్మిస్తున్న హెల్త్ సబ్ సెంటర్కు నాలుగు గుంటల భూమిని బహూకరించిన గుండెబోయిన నరసింహ, గుండెబోయిన పూజారి మల్లేష్ ,గుండెబోయిన శ్రీశైలం, బింగి ఎల్లమ్మ లను సన్మానించారు .ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్లెబోయిన ప్రేమలత సాయి యాదవ్, మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, సిల్వేరు దుర్గయ్య, సాయి యాదవ్, చంద్రయ్య, డుంబాల రామచంద్రయ్య, కారోబార్ శ్రీశైలం యాదవ్, గుండెబోయిన ఐలయ్య, సత్తయ్య, మల్లయ్య, బాలయ్య, నరసింహ, కసిరబోయిన పోశయ్య వల్లపు భగవంత్, రాసాల చిట్టెయ్య శ్రీశైలం, మల్లేష్, బింగి వేణు, గుండెబోయిన రవి, రాజు, నరేష్, ఐలేష్, భూక్య దేవా, గుండెబోయిన బాలు యాదవ్, రాజు యాదవ్, మహేష్ ,బాలరాజు, కుమార్, రాసాల చంటి, మల్లేష్ పాల్గొన్నారు.

# బందర్ కోర్టుకు బాంబు బెదిరింపు

**జయభేరి, మచిలీపట్నం :**

మచిలీపట్నం జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపులు కలకలం సృష్టించింది. తెలుగు రాష్ట్రాల్లో పలు కోర్టులకు గుర్తు తెలియని వ్యక్తుల నుండి ఈమెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ క్రమంలోనే మచిలీపట్నం జిల్లా కోర్టుతోపాటు మరికొన్ని కోర్టులకు కూడా ఇటువంటి హెచ్చరికలు అందినట్టు సమాచారం . సమాచారం అందిన వెంటనే అప్రమతమైన పోలీసులు, బాంబు స్క్వాడ్, మరియు డాగ్ స్పాట్స్ బృందాలతో కోర్టు ఆవరణను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గంటల తరబడి జరిగిన సోదాల్లో ఎటువంటి పేలుడు పదార్థాలు లభించలేదు. దీంతో అధికారులు ఈ బెదిరింపులు ఉత్తుత్తిదే అని తేల్చారు.

# గుడివాడ విగ్రహం ధ్వంసం చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

**వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పైలా శ్రీనివాసరావు డిమాండ్**





**జయభేరి, పరవాడ:**

అనకాపల్లి జిల్లా, తగరంపూడి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు,కాపు నాయకులు స్వర్గీయ గుడివాడ గురునాధరావు విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం అత్యంత హేయమైన,దారుణమైన, అమానుషమైన, పిరికిపందల చర్య అని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, మాడుగుల నియోజకవర్గ పరిశీలకుడు పైల శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ధ్వంసం చేసిన వారిని పోలీసులు వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనను ఖండిస్తూ సమాజానికి సేవ చేసిన మహనీయుడి విగ్రహం పై దాడి చేయడం అనేది కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు, ప్రజల భావోద్వేగాలపై, విలువలపై దాడి చేసినట్టేనని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి ఘటనలు అనకాపల్లి వంటి శాంతియుత ప్రాంతంలో జరగడం బాధాకరం అని అన్నారు. ఈ ఘటన వెనుక కుట్ర కోణం ఉండే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేస్తూ, బాధ్యుల్ని వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని ఆయన డిమాండ్ చేశారు.

అదేవిధంగా, విగ్రహాన్ని ధ్వంసం చేసిన స్థలంలోనే తక్షణమే పునర్నిర్మాణం చేసి, శాంతి భద్రతలను కాపాడాలని కోరారు.ప్రజల్లో కలహాలు రేపడానికి, శాంతిభద్రతలను భంగం చేసేందుకు కొన్ని అరాచక శక్తులు ప్రయత్నిస్తున్నాయని, అలాంటి దుష్ప్రవర్తనలను ప్రజలు ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రజలందరూ శాంతిని కాపాడుతూ, ఎటువంటి అపోహలకు లోనుకాకుండా బాధ్యతగా వ్యవహరించాలని పైల శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

# హుండీలో నగదు, ఆభరణాలు స్వాహా పై ప్రారంభమైన విచారణ..

**జయభేరి, కృష్ణా :**

యనమలకుదురు శివాలయంలో జరిగిన హుండీలో నగదు, ఆభరణాలు స్వాహా పై విచారణ ప్రారంభించారు. ఐదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అధికారులు ఆలయ ఉద్యోగులు, అర్చకులను విచారించారు. పలు రికార్డులను స్వాధీనం చేసుకొని పరిశీలించారు. అసిస్టెంట్ కమిషనర్ లలిత క మాట్లాడుతూ శివాలయంలో నగదు చోరీ, అవకతవకల పై విచారణ చేస్తున్నాం. 15 రోజుల్లో విచారణ పూర్తిచేసి కమిషనర్ కి నివేదిక అందజేస్తాం. గత ఐదు సంవత్సరాల రికార్డులను పరిశీలిస్తామని వెల్లడించారు.

# ప్రైవేటు హాస్పటల్లను తనిఖీ

**వైద్య ఆరోగ్యశాఖ అధికారులు**




**జయభేరి, తుర్కపల్లి, మార్చ్ 23 :**

తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రైవేట్ హాస్పటల్ లను సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లో రోగుల రిజిస్టర్ లను, ఆపరేషన్ల సంబంధించిన రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పిఓఎంసి హెచ్ యశోద, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సుమన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

# మద్రాస్ హైకోర్టుకు చేరిన శ్రీదేవి ఆస్తి వివాదం

**జయభేరి, చెన్నై, మార్చి 23,**

అతిలోక సుందరి, దివంగత నటి శ్రీదేవికి చెందిన ఆస్తి వివాదంపై ఆమె భర్త, ప్రముఖ నిర్మాత బోనీ కపూర్ , కుమార్తెలు జాన్వీ కపూర్ , ఖుషి కపూర్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. తమ కుటుంబ ఆస్తిని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకుని ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ వివాదాన్ని పరిశీలించిన న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేస్తూ, తదుపరి విచారణను మార్చి 26, 2026కి వాయిదా వేసింది. చెంగల్పట్టులోని సుమారు 4.7 ఎకరాల స్థలంపై హక్కుల కోసం కొందరు వ్యక్తులు దాఖలు చేసిన సివిల్ దావాను కొట్టివేయాలని కోరుతూ బోనీ కపూర్ కుటుంబం జాయింట్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ను విచారించిన జస్టిస్ టి.వి. తమిళ్సెల్వి నేతృత్వంలోని ధర్మాసనం, స్థానిక కోర్టులో జరుగుతున్న చర్యలపై తాత్కాలిక స్టే విధించింది. దీనివల్ల ప్రస్తుతానికి కపూర్ కుటుంబానికి కొంత ఊరట లభించినట్లయింది. అసలు ఈ వివాదం 1988లో మొదలైంది. చెన్నైలోని ఈస్ట్ కోస్ట్ రోడ్డులో ఉన్న ఈ విలువైన ఆస్తిని శ్రీదేవి ఏప్రిల్ 19, 1988న చట్టబద్ధంగా కొనుగోలు చేశారు. ఈ భూమికి అసలైన యజమాని ఎం.సి. సంబంధ ముదలియార్. ఆయన కుటుంబ సభ్యుల మధ్య 1960లో జరిగిన ఆస్తి పంపకాల ఒప్పందం ఆధారంగానే శ్రీదేవి ఈ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అప్పటి నుండి ఈ ఆస్తి ఆమె కుటుంబం ఆధీనంలోనే ఉంది.అయితే, ముదలియార్ వారసులమంటూ ముగ్గురు వ్యక్తులు ఈ ఆస్తిపై హక్కులు కోరుతూ వివాదం సృష్టించారు. దీనిపై బోనీ కపూర్ కోర్టులో బలమైన వాదనలు వినిపించారు. సదరు వ్యక్తులు 2005లో తాంబరం తహసీల్దార్ నుండి వారసత్వ ధ్రువపత్రాన్ని పొందారు. అయితే ముదలియార్ కుటుంబం అసలు తాంబరంలో నివసించలేదని, మైలాపూర్లో ఉండేవారని బోనీ కపూర్ కోర్టు దృష్టికి తెచ్చారు. వారసులమని చెప్పుకుంటున్న వారిలో ఒకరు ముదలియార్ కుమారుడి రెండో భార్య అని క్లెయిమ్ చేస్తున్నారు. కానీ, మొదటి భార్య బతికి ఉండగానే జరిగిన ఈ వివాహం చట్టబద్ధం కాదని, హిందూ వారసత్వ చట్టం ప్రకారం వారికి ఆస్తిలో వాటా ఉండదని బోనీ కపూర్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ ఎన్. ఆనంద్ వెంకటేష్, ఆ ముగ్గురు వ్యక్తుల పేరుతో ఉన్న మోసపూరిత వారసత్వ ధ్రువపత్రాన్ని రద్దు చేయాలని ఆదేశించారు. దీనిపై నాలుగు వారాల్లోగా తగిన నిర్ణయం తీసుకోవాలని తాంబరం తాలూకా తహసీల్దార్కు స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఈ హైకేసు హైకోర్టు పరిధిలో ఉంది. మోసపూరిత పత్రాలతో తమను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీదేవి కుటుంబం కోరుతోంది. వచ్చే విచారణలో కోర్టు ఎలాంటి తుది నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.



# విశాఖలో మంత్రి లోకేష్ ప్రజాదర్బార్

**84వ రోజు వినతిపత్రాల స్వీకరణ**



**జయభేరి, విశాఖపట్నం:**

రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ విశాఖ టీడీపీ కార్యాలయంలో 84వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. విశాఖ పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు పెద్దఎత్తున వచ్చి వినతిపత్రాలు అందజేశారు. తమకు వయో పరిమితి 62 సంవత్సరాలకు పెంచాలని ఆంధ్రా యూనివర్సిటీ మినిమం టైమ్ స్కేల్ ఉద్యోగులు కోరారు. ఇటీవల విడుదల చేసిన జాబ్ కేలండర్ లో విద్యుత్ శాఖ ఏఈఈ , జెఎల్ఎం పోస్టులను కూడా కలిపి నోటిఫికేషన్ ఇవ్వాలని పలువురు అభ్యర్థులు విన్నవించారు. కొత్తగా ప్రారంభించబోయే భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో తమ సేవలను ఉపయోగించు కోవాలని విశాఖ ఎయిర్ పోర్టు పోర్టర్లు వినతిపత్రం సమర్పించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు



**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ రాష్ట్రంలో రైతు భరోసా పథకం కింద రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిన సందర్భంగా నేడు హైదరాబాద్ లోని అసెంబ్లీ ముఖ్యమంత్రి కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్.




# అర్బన్ క్లీన్ యాప్

**జయభేరి, హైదరాబాద్ :**

నగర జీవనశైలి అంటేనే.. ఉరు కుల.. పరుగుల జీవితం.. ఇంట్లో పనులు చేసుకునే తీరిక, సమయం చాలా మందికి ఉండదు.. అలాంటి సమయంలోనే నమ్మకమైన సర్వీస్ ఇచ్చేవాళ్లు ఎంతో ముఖ్యమని సినీ నటుడు సత్యదేవ్ అన్నారు. హైదరాబాద్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అర్బన్ క్లీన్ ప్లాట్ఫామ్ను, మొబైల్ యాప్ను ప్రారంభించారు. రోజురోజుకు అభివృద్ధి చెందుతోన్న హైదరాబాద్ వంటి నగరం లో తొలిసారి ఇన్ కమ్యూనిటీ సేవక్ అనే కాన్సెప్ట్ తీసుకురావడం అభినంద నీయమని సత్యదేవ్ అన్నారు. తాము ఇప్పటికే ఇన్ కమ్యూనిటీ సర్వీసెస్ ద్వారా 11 వేల సేవలు అందించామని, తొలి దశలో 32 వేల మందికి సర్వీస్ అందించేందుకు సిద్ధంగా ఉన్నామని అర్బన్ క్లీన్ ఫౌండర్ సీఈవో వాడ పల్లి రామకృష్ణ తెలిపారు. తమ సిబ్బంది ఇంట్లో అన్ని విభాగాలకు సంబంధించిన సేవలూ అందిస్తారని, వినియోగదారుల భద్రతతో పాటు, సుశిక్షితులైన పనివారినే తీసుకుంటు న్నట్లు వెల్లడించారు.

# రేషన్ కార్డులు ఉన్నవారందరికీ రూ.5 లక్షల జీవిత బీమా!




**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ ప్రభుత్వం మరో నూతన పథకానికి శ్రీకారం చుట్టింది. 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పేరుతో రేషన్ కార్డులు ఉన్న ప్రతి కుటుంబానికీ జీవిత బీమాను అందించనుంది. ఇటీవల డిప్యూటీ సీఎం భట్టి ఈ పథకంపై బడ్జెట్ ప్రసంగంలో ప్రకటన చేయగా..జూన్ 2 న పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ఈ స్కీమ్ కింద రేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల జీవిత బీమా వర్తింపచేస్తారు. సామాజిక, ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా రాష్ట్ర పౌరులందరికీ పథకం వర్తించనున్నట్లు సమాచారం.

# అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధ్వజం



**జయభేరి, హైదరాబాద్, మార్చి 23 ;**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ప్రజాగ్రహాన్ని అణిచివేయలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హెచ్చరించారు. బీజేపీ చేపట్టిన 'చలో అసెంబ్లీ' కార్యక్రమాన్ని అడ్డుకోవడం, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావుతో పాటు సీనియర్ నేతలను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని ఆయన ఖండించారు. శాంతియుత నిరసనలను అడ్డుకోవడం ప్రభుత్వ అభద్రతాభావానికి నిదర్శనమని, రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన కాకుండా పోలీస్ రాజ్యం నడుస్తోందని విమర్శించారు. ఎన్నికల వేళ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై గళమెత్తుతున్న ప్రతిపక్షాల గొంతు నొక్కడం దుర్మార్గమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని పోలీసు బలగాలతో అడ్డుకోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావుతో పాటు పలువురు సీనియర్ నాయకులను, కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని కిషన్ రెడ్డి ఖండించారు. తెలంగాణలో అసలు ప్రజాస్వామ్యం ఉందా? లేక పోలీసులతో పాలన సాగిస్తున్నారా? అని ఆయన ప్రశ్నించారు. శాంతియుతంగా నిరసన తెలిపే ప్రాథమిక హక్కును కూడా కాలరాయడం కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకత్వానికి పరాకాష్ట అని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపితే అరెస్టులు చేయడం వారి అభద్రతాభావాన్ని సూచిస్తోందని పేర్కొన్నారు.అధికారంలోకి రావడం కోసం పచ్చి అబద్ధాలతో ప్రజలను నమ్మించి, ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. రైతులు, యువత, మహిళలు తమకు న్యాయం ఎప్పుడు జరుగుతుందని ప్రశ్నిస్తుంటే, సమాధానం చెప్పలేక ప్రభుత్వం ఉలిక్కిపడుతోందని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్కు ప్రజా సంక్షేమం కంటే కమిషన్ల వసూళ్లపైనే మక్కువ ఎక్కువగా ఉందని ఘాటుగా విమర్శించారు.అరెస్టులు, లాఠీచార్జీలతో బీజేపీ పోరాటాన్ని అణచివేయలేరని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల పక్షాన నిలబడి నిలదీయడం తమ బాధ్యత అని, అవినీతి మరియు అసమర్థ పాలనను గద్దె దించే వరకు విశ్రమించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఇది కేవలం ఆరంభం మాత్రమే. రానున్న రోజుల్లో ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం అని ఆయన ప్రకటించారు. ప్రజలు ప్రభుత్వంపై విసిగిపోయి ఉన్నారని, త్వరలోనే ప్రజాగ్రహం ముందు కాంగ్రెస్ ప్రభుత్వం తలవంచక తప్పదని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

- బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు
- అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం.
- విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు



**జయభేరి, దేవరకొండ :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026, 27 బడ్జెట్లో విద్యారంగంకు తీవ్ర అన్యాయం జరిగింది అని బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు అన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడ్జెట్ కేవలం అంకెల గారడీ మాత్రమేనని ఆయన అన్నారు.రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయించిన 8.22శాతం మాత్రమే అని ఆయన అన్నారు. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో మొదటి బడ్జెట్లో 15శాతం కేటాయింపు చేస్తామని ఇచ్చిన హామీ నీ పూర్తిగా ఈ బడ్జెట్లో కూడా విస్మరించింది అని ఆయన తెలిపారు. విద్య రంగానికి కనీసం 10 శాతానికి కూడా కేటాయించక పోవడం దారుణం అని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ఆయన అన్నారు.బడ్జెట్లో 100 కోట్లు రెనోవేషన్ కోసం కేటాయింపు చేశారు అని 100 కోట్లతో హాస్టల్స్ ఎలా బాగుపడతాయని ఆయన అడిగారు.గురుకుల అద్దె భవనాలు, కెజిబివిలు అదనపు బిల్డింగ్స్, సంక్షేమ వసతిగృహాల మౌళిక సదుపాయాలు ఈ అంశాలపై సరైన ప్రస్తావన లేక పోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. విద్య రంగానికి బడ్జెట్ పెంచాలని గత బడ్జెట్ కు ఈ బడ్జెట్ కు పెంచినట్లు కనిపించేది కానీ విద్యకు తీవ్ర మెండిచెయ్యి చుపారని అని అన్నారు. ఉన్నత విద్యపై సవతి తల్లి ప్రేమ కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తోంది అని ఆయన అన్నారు. బడ్జెట్ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలపై ప్రభుత్వం 4,343కోట్లు కేటాయింపు చేస్తామని చెప్పారు కానీ గత బకాయిలు భారీగా పేరుకుపోయిన వాటి గురించి ప్రస్తావన లేదు. ఈ సంవత్సరం ఫీజులు మళ్ళీ అదనంగా ఉంటాయి.రూ. 9,500 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయినా, వాటి చెల్లింపుపై స్పష్టమైన ప్రణాళిక లేకపోవడం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడటమేనని ఆయన అన్నారు.బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించిన నియామకాల సంఖ్యలు వాస్తవానికి గతంలో ప్రారంభమైన ప్రక్రియలే తప్ప కొత్త అవకాశాలు కావని స్పష్టం చేసింది. తక్షణమే బడ్జెట్ సవరించి విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో కనీసం 30శాతం నిధుల కేటాయింపులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల తక్షణ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఇప్పటికైనా మాటలకే పరిమితం కాకుండా, విద్యార్థుల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, మండల అధ్యక్షులు పాత్లవత్ లక్ష్మణ్, కౌన్సిలర్ పొట్ట మధు, జమీర్ బాబా, మైనంపల్లి ప్రవీణ్, చాట్ల ప్రశాంత్, ఎర్ర విజయ్, బత్తుల ఆంజనేయులు, వెంకట్ ,అంజి,రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# మోడీ దిగ్రేట్...

**జయభేరి, విజయవాడ,మార్చి 23 ;**

భారతదేశంలో ప్రభుత్వ అధినేతగా సుదీర్ఘకాలం పనిచేసిన వ్యక్తిగా ప్రధాని నరేంద్ర మోదీ చారిత్రాత్మక రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మాజీ సీఎం వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆయనకు అభినందనలు తెలిపారు. ఇక సీఎం చంద్రబాబు నాయుడు ఆదివారమే ప్రధానిని అభినందించిన విషయం తెలిసిందే.ఈ అసాధారణ మైలురాయిపై పవన్ కల్యాణ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత ప్రధానిగా మొత్తం 8,931 రోజులు నిరంతరాయంగా ప్రభుత్వ అధినేతగా సేవలు అందించడంపై ప్రధానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. "ఆయన ప్రస్థానం కేవలం పదవీకాలానికి సంబంధించింది కాదు. ఇది తిరుగులేని సంకల్పం, అలుపెరగని అంకితభావం, భారత సేవకే అంకితమైన జీవితం. అట్టడుగు స్థాయి నాయకత్వం నుంచి ప్రపంచ వేదికపై దేశానికి మార్గనిర్దేశం చేసే వరకు, 'దేశమే ప్రథమం' అనే స్పష్టమైన దార్శనికతతో ఆయన పాలనను పునర్నిర్వచించారు" అని పవన్ కల్యాణ్ తన పోస్ట్లో పేర్కొన్నారు. రెండు దశాబ్దాలకు పైగా ఆయన నాయకత్వం క్రమశిక్షణ, త్యాగం, అసమానమైన పనితీరుకు నిదర్శనమని, దేశ మౌలిక సదుపాయాల బలోపేతం, పేదల సాధికారత, డిజిటల్ విప్లవం, ప్రపంచ వేదికపై భారత్ ప్రతిష్ఠను పెంచడం వంటి అంశాలు లక్షలాది మందికి స్ఫూర్తినిస్తాయని కొనియాడారు. మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి కూడా ప్రధాని మోదీకి శుభాకాంక్షలు తెలియజేశారు. "ప్రభుత్వ అధినేతగా 8,931 రోజులు పూర్తి చేసుకుని, ప్రజా సేవలో చారిత్రక మైలురాయిని నెలకొల్పిన ప్రధాని నరేంద్ర మోదీ గారికి హృదయపూర్వక అభినందనలు. ఈ ఘనత ఒక వ్యక్తి సంకల్పానికి, దృఢచిత్తానికి నిదర్శనం. దేశ సేవలో మీకు మరింత శక్తి, ఆరోగ్యం కలగాలని కోరుకుంటున్నాను" అని జగన్ ఎక్స్లో పోస్ట్ చేశారు.అంతకు ముందు సీఎం చంద్రబాబు నాయుడు కూడా ప్రధానిని అభినందించారు. దేశ పురోగతి, శ్రేయస్సు కోసం ప్రధాని మోదీ అంకితభావం, దార్శనిక నాయకత్వానికి ఈ ఘనత ప్రతిబింబమని ఆయన పేర్కొన్నారు. కాగా, సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉన్న 8,930 రోజుల రికార్డును ప్రధాని మోదీ అధిగమించి, భారతదేశంలో అత్యధిక కాలం ప్రభుత్వ అధినేతగా పనిచేసిన నేతగా నిలిచారు.



# రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి

**జయభేరి, గుంటూరు ;**

ఎడ్లపాడు జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం లో ఒక వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... సోమవారం ఒంగోలు నుండి వెన్నపూస లోడుతో విజయవాడ వెళుతున్న టాటా మేజిక్ వాహనం ఆగి ఉన్న లారీని ఢీ కొట్టగా డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. డ్రైవర్ నిద్రమత్తె కారణమని స్థానికులు తెలిపారు.సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు .పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జిల్లా కలెక్టర్ కు వెంచర్ గురించి వినతిపత్రం

**జయభేరి, చింతపల్లి :**



చింతపల్లి మండలం వింజమూరు గ్రామంలో సర్వేనెంబర్ 527 భూమిలో రంగురంగు బ్రోచర్లతో RRR వెంచర్ పేరుతో ఫామ్ ల్యాండ్ అని అమ్ముతా ఉన్నారు విచ్చలవిడిగా తన ఇష్టానుసారంగా రేటు నిర్ణయించుకొని అమ్ముకొని వెళ్తా ఉన్నాడు గతంలో ఆ వెంచర్ భూములు మా దళితులకు సంబంధించినవి అదేవిధంగా ఆ వెంచర్లో ప్రస్తుతం మా కుల దైవమైనటువంటి ముత్యాలమ్మ గుడి ఉన్నది. ఆ దేవస్థానానికి కూడా స్థలం కేటాయించకుండా తన ఇష్టానుసారంగా డెవలప్ చేస్తున్నానని హైదరాబాద్ కి దగ్గరలో ఉందని చెప్పేసి మాయమాటలు చెప్పి జనాలను మోసం చేస్తూ ఎలాంటి పర్మిషన్ లేకుండా ఆ భూమిని ఫామ్ ల్యాండ్ కింద అమ్ముతా ఉన్నాడు దేవరకొండ RDO కి తేదీ 04 .02.2026 రోజున దరఖాస్తు ఇవ్వడం జరిగింది. తక్షణమే ఈ వెంచర్ పైన విచారిస్తానని చెప్పడం జరిగింది కానీ ఇప్పటివరకు ఎలాంటి విచారణ లేకుండానే యధావిధిగా పనులు కొనసాగుతూ అమ్మకాలు జరుగుతూ ఉంటే నల్గొండ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగినది తక్షణమే అటువంటి ఆర్డీవో ని DTCP సంబంధించిన అధికారులని విచారించి ఈ వెంచర్ కి ఎలాంటి పర్మిషన్ లేవని తెలుసుకొని స్థానికంగా చింతపల్లి ఎమ్మార్వో కి చరవాణి ద్వారా 527 సర్వే నెంబర్ లో ఉన్న భూమిని రిజిస్ట్రేషన్ ను తక్షణమే ఆపివేయాలి అని చెప్పేసి ఆ వెంచర్ లో ఎలాంటి పనులు నిర్వహించకూడదని కలెక్టర్ చింతపల్లి ఎమ్మార్వో కి వివరించడం జరిగినది. కలెక్టర్కు వినతిపత్రం అందజేసిన వారు ఆరెకంటి మురళి మాదిగ భారత రాష్ట్ర సమితి పార్టీ విద్యార్థి విభాగం చింతపల్లి మండల అధ్యక్షులు.

# ఇది తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక నిర్ణయం



- బేగం పేట వరుణ్ మోటార్స్ వద్ద "వాహన్" పోర్టల్ ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**జయభేరి, హైదరాబాద్:**

బేగంపేట వరుణ్ మోటార్స్ వద్ద "వాహన్" పోర్టల్ ను లాంఛనంగా ప్రారంభించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. వాహన్ పోర్టల్ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. ఇది తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక నిర్ణయం. ప్రజా పాలన ప్రభుత్వం వచ్చిన తరువాత రవాణా శాఖ లో అనేక సంస్కరణలు తీసుకొచ్చాం దేశంలో అన్ని రాష్ట్రాలు వాహన్ సారథి లో ఉండేవి గత సంవత్సరం తెలంగాణ ప్రభుత్వం సారథి లో చేరాం. వాహన్ లో చేరాం వాహన్ ద్వారా సోమవారం నుండి రెండవ వాహన కొనుగోలు చేసే వారికి 2 శాతం అదనపు టాక్స్ రద్దు చేయడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 15 చెక్కు పోస్టులు ఎత్తివేశాం వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తున్నాం. రవాణా శాఖ ఈవి పాలసీ,స్క్రాప్ పాలసీ తీసుకొచ్చాం షో రూమ్ లలో పారదర్శకంగా వాహనాల రిజిస్టేషన్ అయ్యేలా చేశాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రవాణా శాఖ చేస్తున్న సంస్కరణలు, రోడ్ సేఫ్టీ పై కేంద్రంలోనే తెలంగాణ ను గడ్కరీ గారు అభినందించారు. ఈవీ పాలసీ ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలకు తెలంగాణ బ్రాండ్ గా మారుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రవాణా శాఖ ఈ డిజిటల్ మార్పును ముందుకు తీసుకెళ్తోంది. మన రాష్ట్రంలో రోజుకు సుమారు 1,500 వాహనాలు కొత్తగా రోడ్లపైకి వస్తున్నాయి ఇలాంటి భారీ సంఖ్యలో వాహనాల సమాచారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలంటే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అవసరం. ఈ అవసరాన్ని తీర్చడానికి వాహన్ పోర్టల్ ఎంతో ఉపయోగపడుతుంది. ఈ పోర్టల్ ద్వారా వాహనాలకు సంబంధించిన అన్ని వివరాలు ఒకే జాతీయ డేటాబేస్లో సమీకరించబడతాయి దీని వల్ల సేవలు మరింత వేగంగా, పారదర్శకంగా అందుతాయి. వాహన రిజిస్ట్రేషన్, ఓనర్షిప్ ట్రాన్స్ఫర్, పన్నుల చెల్లింపు వంటి సేవలు ఇప్పుడు ప్రజలకు సులభంగా అందుబాటులోకి వస్తాయి ప్రభుత్వం ప్రజలకు ఆర్థికంగా కూడా ఉపశమనం కలిగించే నిర్ణయం తీసుకుంది. సోమవారం నుండి రెండవ మరియు తదుపరి వ్యక్తిగత వాహనాలపై ఉన్న అదనపు 2% జీవితకాల పన్నును రద్దు చేస్తున్నాము ఇది ప్రజలకు ఎంతో ప్రయోజనం కలిగిస్తుంది. వాహన్ పోర్టల్ ద్వారా ప్రభుత్వానికి ఖచ్చితమైన డేటా లభించి, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిర్వహణ, మరియు భవిష్యత్ ప్రణాళికల్లో మెరుగైన నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడుతుంది. డిజిటల్ తెలంగాణ నిర్మాణంలో మనమందరం కలిసి ముందుకు సాగుదాం గతంలో వాహనాల రిజిస్ట్రేషన్ రవాణా శాఖ కార్యాలయాల్లో జరిగేది దానిపై సంస్కరణలు తెచ్చి వాహనాలు కొనుగోలు చేసిన షో రూమ్ లలోనే వాహనాల రిజిస్ట్రేషన్ జరుగుతుంది. ప్రభుత్వ వాహనాలు కొనుగోలు చేసే వాటికి ఈవి వాహనాలు కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. హైదరాబాద్ లో అన్ని డీజిల్ ఆటో లు రేటిరోఫిట్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మేము పారదర్శకంగా సమర్థవంతంగా వాహనదారులకు,డీలర్ల తో కోఆర్డినేట్ చేస్తూ సౌకర్యాలు కల్పిస్తున్నాం 2016 లో ప్రారంభమైన ఈ వాహన సారథి లో మనం సోమవారం చేరాం. గత 10 సంవత్సరాలుగా తెలంగాణ చేరలేదు గత సంవత్సరం నిర్ణయం తీసుకొని సారథి లో చేరి వాహన్ లో చేరాం. వాహనాలకు సంబంధించిన డేటా ఆన్లైన్ లో ఉంటుంది తెలంగాణ భారతదేశంలో అంతర్భాగంగా ఉంటుంది.

**ప్రభుత్వం తెస్తున్న పాలసీ లో భాగస్వామ్యం కావాలి**

ఈవీ డీలర్లను ప్రభుత్వం కోరుతుంది కంజిమర్లు మీ దగ్గరకు వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకునేలా చేశాం. కన్స్యూమర్ కి ఇబ్బందులు లేకుండా చూడాలి పారదర్శకంగా సమర్థవంతంగా చేయాలి వారికి త్వర తర్వగా పూర్తయ్యేలా చేయాలి. రోడ్ సేఫ్టీ లో జ్యూరీ భాగస్వామి కావాలి మీరు వాహనాలు అమ్మినప్పుడు రోడ్ సేఫ్టీ పై అవగాహన కల్పించేలా కొనుగోలు చేసిన వారికి హెల్మెట్ లు ఇవ్వడం కాలుష్యాన్ని తగ్గించేలా వాహనాన్ని కొనుగోలు చేసిన వారికి ఒక మొక్కను అందించాలి. ఈ అవకాశాన్ని ప్రజలంతా ఉపయోగించుకోవాలి ఏటీఎస్ లు ఏర్పాటు చేస్తున్నాం రవాణా శాఖ కు కొత్త లోగో తెచ్చాం. రవాణా శాఖ తెస్తున్న సంస్కరణలు పై ప్రజలు సంతోషంగా ఉన్నారు రవాణా శాఖ లో 100 శాతం ఆన్లైన్ లో సేవలు కొనసాగిస్తున్నాం. తెలంగాణ రావడానికి కారకులు ఆర్టీసీ ఉద్యోగులు రవాణా శాఖ ఆర్టీసీ ఉద్యోగులకు కుటుంబ పెద్దగా ఉంటా. ప్రభుత్వ పరిధిలో రెండు అంశాలున్నాయి విలీనం గుర్తింపు సంఘాలు అంశం ప్రభుత్వం పరిధిలో ఉంద మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తీ, జెటిసి లు చంద్రశేఖర్ గౌడ్, రమేష్, శివలింగయ్య, ఎన్ఐసి ప్రతినిధి జగదీప్ , వరుణ్ మోటార్స్ అధినేత వరుణ్, డిటిసి లు ఇతర రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.



# కరివేపాకు హెయిర్ స్ప్రే.. ఇలా చేస్తే జుట్టు వద్దన్నా పెరుగుతుంది..!

ప్రస్తుతం జుట్టు రాలడం అనే సమస్య అందరినీ వేధిస్తోంది. ఆడ, మగ అని తేడా లేకుండా ఈ సమస్యను అందరూ ఫేస్ చేస్తున్నారు. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, కాలుష్యం, ఒత్తిడి ఇలా అనేక కారణాల వల్ల జుట్టు రాలడం, లేదా చిన్న వయసులోనే తెల్ల జుట్టు రావడం సమస్య అనేకమందిని వేధిస్తోంది. అయితే ఈ సమస్యను పరిష్కరించుకోవడం కోసం అనేక రకాల షాంపోలు, ఇతర హెయిర్ ఆయిల్స్ వాడుతుంటారు. అయితే పలు కారణాల వల్ల ఈ సమస్య తగ్గకపోగా అధికమవుతూ వస్తోంది.

అయితే ఇప్పుడు ఈ సమస్యకు వంటింట్లోనే బెస్ట్ చిట్కా ఉందని మీలో చాలా మందికి తెలియదు. మనం రోజూ వాడే పదార్థాలతోనే ఈ జుట్టు రాలుట సమస్యకు బెస్ట్ రెమెడీని తయారు చేసుకోవచ్చు. ప్రతి ఇంట్లో సులభంగా లభ్యం అయ్యే కరివేపాకుతో ఈ సూపర్ మెడిసిన్ ను తయారు చేసుకోవచ్చు. కరివేపాకులో అనేక ఔషధ గుణాలు ఉన్నాయి. కరివేపాకు జుట్టుకు చాలా మేలు చేస్తుంది. కరివేపాకును వాడటం వల్ల జుట్టును నల్లగా, మందంగా మారుతుంది. అంతేకాక జుట్టును ఒత్తుగా చేయడానికి కరివేపాకు ఎంతో సాయపడుతుంది.

కరివేపాకులోని విటమీన్ సీ, ఐరన్, కాల్షియం, యాంటీ ఆక్సిండెంట్స్ అలాగే అమైనో యాసిడ్స్ కారణంగా జుట్టు రాలిపోవడం ఆగడమే కాకుండా.. జుట్టు మళ్లీ మందంగా, బలంగా మారుతుంది. మరి కరివేపాకుతో ఈ హెయిర్ స్ప్రే ను ఎలా తయారు చేసుకోవాలి..? కరివేపాకుతో పాటు ఇంకా ఏఏ పదార్థాలు కావాలి..? కరివేపాకు హెయిర్ స్ప్రే తయారీ విధానం ఏంటి..?

కరివేపాకు నూనె తయారీకి ఒక గుప్పెడు కరివేపాకు రెమ్మలు, అర కప్పు కొబ్బరి నూనె తీసుకోవాలి. కొబ్బరి నూనెను ఓగిన్నెలో పోసి వేడి చేయాలి. ఆ తర్వాత దానిలో కరివేపాకు వేసుకోవాలి. అలా ఆకులు నల్లగా మారేంతవరకూ ఈ నూనెను తక్కువ మంట మీద ఉడికించుకోవాలి. ఆ తర్వాత గ్యాస్ ఆఫ్ చేసుకుని నూనెను చల్లబరచాలి. ఇప్పుడు ఆ నూనెను వడకట్టుకోవాలి. ఆ స్వచ్ఛమైన కరివేపాకు నూనెను గాలి దూరని ఓ గాజు సీసాలో నిల్వ చేసుకోవాలి. ఇక ఈ నూనెతో వారానికి 23 సార్లు తలకు మసాజ్ చేసుకోవాలి. అలా ఒక 1 గంటపాటు పెట్టుకుని ఆ తర్వాత కడిగేసుకోవాలి.



# వేసవిలో బీర్ తాగుతున్నారా..


మద్యం ఆరోగ్యానికి హానికరం. అయినా, మద్యం విక్రయాలు ఏ మాత్రం తగ్గటం లేదు. మద్యంలో అనేక రకాల బ్రాండ్లు ఉన్నాయి. యువత ఎక్కువగా బీర్ తాగుతూ వీకెండ్ వైబ్స్ ను ఎంజాయ్ చేస్తూ ఉంటారు. బీర్లు ఎక్కువగా తాగడం మంచిది కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. బీర్లలో ఆల్కహాల్ శాతం తక్కువగా ఉన్నప్పటికీ అతిగా సేవిస్తే మాత్రం అనర్థాలు తప్పవని చెబుతు న్నారు.

బీర్లు అతిగా తాగితే అనేక రకాల అనారోగ్య సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. చాలా మంది బీర్ తాగుతూ ఎంజాయ్ చేస్తున్నామని భావిస్తూ ఉంటారు. కానీ, బీర్ లో కూడా ఆల్కహాల్ ఉంటుంది. ఇది మన ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. బీర్ తాగడం వల్ల పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోతుంది. ఎముకలు బలహీనంగా తయారవుతాయి. 35 సంవత్సరాలు దాటిన తరువాత ఎముకల సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. మహిళలు బీర్ తాగడం వల్ల హార్మోన్ల అసమతుల్యత వంటి సమస్యలు తలెత్తుతాయి. పురుషులు బీర్ తాగడం వల్ల వారిలో ఛాతి పెరుగుతుంది.

బీర్ తాగడం వల్ల మూత్రవిసర్జన పెరుగుతుంది. దీంతో శరీరం డీహైడ్రేషన్ బారిన పడుతుంది. తలతిరగడం, తలనొప్పి, అలసట వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. బీర్ లో ఉండే ఆల్కహాల్ పేగులో ఉండే పొరలను చికాకుకు గురి చేస్తుంది. బీర్ ను అధికంగా తీసుకోవడం వల్ల కాలేయంపై తీవ్ర ఒత్తిడి పడుతుంది. దీర్ఘ కాలం పాటు బీర్ తాగడం వల్ల సిర్రోసిస్, ఫ్యాటీ లివర్, ఆల్కహాలిక్ హెపటైటిస్ వంటి కాలేయ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. కాలక్రమేణా మెదడు పనితీరు కూడా దెబ్బతింటుంది.

పరిమితికి మించితే సమస్యలు తప్పవు ఎక్కువగా బీర్ తాగడం వల్ల గుండె ఆరోగ్యంపై కూడా ప్రభావం పడుతుంది. గుండెపోటు, స్ట్రోక్ వంటి సమస్యలు వస్తాయి. కనుక బీర్ ను తీసుకోకపోవడమే మంచిదని వైద్యులు చెబుతున్నారు. బీర్ తాగే అలవాటును ఒక్కసారిగా మానేయలేని వారు ఈ అలవాటును క్రమంగా తగ్గించుకునే ప్రయత్నం చేయాలని వైద్యులు సలహా ఇస్తున్నారు.

బీర్ వంటి ఆల్కహాల్ కలిగిన పానీయాలను ఆరు నెలల పాటు తీసుకోకపోవడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంలో పెద్ద మార్పులను చూడవచ్చని వైద్యులు తెలియజేస్తున్నారు. బీర్ ను మానేయడం వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాల ను పొందవచ్చని సూచిస్తున్నారు. మద్యానికి బానిసైన వారికి నిద్రలేమి సమస్యలు తలెత్తుతాయి. తొలుత మత్తులో నిద్రపోయినా తర్వాత వారికి నిద్రాభంగం జరుగుతుంది. దీని వల్ల సరైన నిద్ర ఉండదు. మరుసటి రోజు అలసట, మానసిక ఒత్తిడికి గురవుతారు. బీరులో క్యాలరీలు అధికంగా ఉండటం వల్ల త్వరగా బరువు పెరుగుతారని, తద్వారా ఊబకాయం సమస్య బారిన పడతారని చెబుతున్నారు. అలాగే శరీరంలో కొలెస్ట్రాల్ శాతం పెరుతుందని హెచ్చరిస్తున్నారు.



# రోజూ 45 నిమిషాలు వాకింగ్

## జీవితంలో జరిగే అద్భుతమైన మార్పు ఏంటో తెలుసా!

**ఆరోగ్యంగా ఉండాలంటే జిమ్‌కి వెళ్లి గంటల తరబడి చెమటలు చిందించాలనో, కష్టతరమైన వ్యాయామాలు చేయాలనో చాలామంది భావిస్తుంటారు. కానీ, ఆడంబరాలు లేని అతి సాధారణమైన 'నడక' మన జీవితంలో ఎంతటి మార్పు తీసుకువస్తుందో ఫిట్‌నెస్ ఇన్‌ఫ్లుయెన్సర్ కోర్ట్నీ నిరూపించారు. కేవలం 45 రోజుల పాటు, రోజుకు 45 నిమిషాల నడక ఆమె శారీరక, మానసిక స్థితిని ఎలా మార్చేసిందో తెలుసుకుందాం..**

మనం ఏదైనా సాధించాలంటే తీవ్రమైన శ్రమ ఉండాలని అనుకుంటాం. కానీ, ఫిట్‌నెస్ విషయంలో తీవ్రత కంటే 'నిలకడ' ఎక్కువ ఫలితాలను ఇస్తుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో 'కోర్ట్నీస్ హెల్త్ కార్నర్' నడిపే కోర్ట్నీ, తన 45 రోజుల నడక ప్రయాణాన్ని పంచుకున్నారు. ఇది కేవలం బరువు తగ్గడం గురించి మాత్రమే కాదు, జీవితంపై ఆమె దృక్పథాన్ని మార్చిన ఒక అద్భుత ప్రయాణం.

### క్రమశిక్షణకు పునాది

ప్రతిరోజూ 45 నిమిషాల పాటు నడవాలనే నిశ్చయించుకోవడం కోర్ట్నీలో ఒక తెలియని ఉత్సాహాన్ని నింపింది. తనకు తాను ఇచ్చుకున్న మాటను నిలబెట్టుకోవడం వల్ల ఇతర పనుల్లో కూడా క్రమశిక్షణ పెరిగింది. "రోజువారీ నడక నా జీవితంలోని ఇతర పనులను సులభతరం చేసింది. ఒక మంచి ఎంపిక మరో మంచి నిర్ణయానికి దారితీసింది" అని ఆమె వివరించారు.

ఈ చిన్న అలవాటు ఆమెలో అపారమైన ఆత్మవిశ్వాసాన్ని నింపింది. నడక అనేది కోర్ట్నీకి కేవలం వ్యాయామం మాత్రమే కాదు, అది ఒక 'మీటైమ్'. గందరగోళంగా ఉన్న మనసుతో నడక మొదలుపెట్టినా, ముగించే సమయానికి చాలా ప్రశాంతంగా, ఉల్లాసంగా అనిపించేదట. కుటుంబ సభ్యుల సహకారంతో ఎలాంటి అంతరాయం లేని ఈ సమయం ఆమెలోని ఒత్తిడిని తగ్గించి, మానసిక స్పష్టతను ఇచ్చింది.

### పెరిగిన శారీరక సామర్థ్యం..

మొదట్లో ట్రెడ్‌మిల్ మీద కొంచెం వాలు కూడా కష్టంగా అనిపించిన కోర్ట్నీకి, 45 రోజుల నిరంతర సాధనతో 5 నుండి 10 శాతం వాలును కూడా సులభంగా అధిగమించే స్టామినా పెరిగింది. క్రమం తప్పకుండా చేసే చిన్న ప్రయత్నం కూడా కాలక్రమేణా గొప్ప శారీరక శక్తిని ఇస్తుందని ఆమె నిరూపించారు. ఒక ఉపాధ్యాయురాలిగా ఉన్న కోర్ట్నీకి, నడక సమయంలో కొత్త ఆలోచనలు రావడం మొదలైంది.

స్క్రీన్లకు, బాధ్యతలకు దూరంగా నడుస్తున్నప్పుడు ఆమె మెదడు స్వేచ్ఛగా ఆలోచించి, పాఠ్యాంశాల ప్రణాళికలు, సమస్యల పరిష్కార మార్గాలను కనుగొనేది. నడక అనేది మెదడుకు విరామ సమయంలా పనిచేసి, సృజనాత్మకతను పెంచిందని ఆమె పేర్కొన్నారు.


పెద్ద పెద్ద మార్పుల కంటే స్థిరంగా చేసే చిన్న పనులే జీవితాన్ని మారుస్తాయి. ఖరీదైన జిమ్ మెంబర్‌షిప్‌లు, కష్టమైన డైట్‌లు లేకుండానే కేవలం 'నడక'తో కోర్ట్నీ తన ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకున్నారు. మీరు కూడా మీ జీవితంలో మార్పు కోరుకుంటున్నారా? అయితే, ఈరోజే ఒక చిన్న అడుగు వేయండి!





# మైసూర్ వీధుల్లో మన్నారా చోప్రా సందడి!


మైసూర్ అంటే మనకు ముందుగా గుర్తొచ్చేవి ప్యాలెస్ అందాలు, సుగంధ పరిమళాలు. కానీ, ఒక ఫుడ్ లవర్ దృష్టిలో మైసూర్ అంటే అది కేవలం ఒక నగరం కాదు, రుచికరమైన 'మైసూర్ మసాలా దోశ', నోట్లో వేసుకోగానే కరిగిపోయే 'మైసూర్ పాక్'కు కేరాఫ్ అడ్రస్. ఇటీవల నటి మన్నారా చోప్రా కూడా ఇదే విషయాన్ని నిరూపించారు. మైసూర్ ఫ్యాషన్ వీక్‌లో షోస్టాపర్‌గా మెరిసిన ఈ బ్యూటీ, రాంప్ వాక్ ముగియగానే నేరుగా మైసూర్ లోకల్ ఫుడ్ రుచుల్లో మునిగిపోయారు. ఆ విశేషాలతో పాటు, ఇంట్లోనే హోటల్ స్టైల్ మైసూర్ మసాలా దోశ ఎలా చేసుకోవాలో తెలుసుకుందాం. ఒకరోజు మొత్తం డైటింగ్‌లో ఉన్న మన్నారా, షో ముగియగానే వేడివేడి క్రిస్పీ మైసూర్ మసాలా దోశను కొబ్బరి చట్నీతో ఆస్వాదించారు. "లోకల్ ఫుడ్ ఇస్ ద బెస్ట్ ఫుడ్" అంటూ ఆమె ఇచ్చిన రివ్యూ నెటిజన్లను ఆకట్టుకుంటోంది. ఆ తర్వాత నెయ్యితో నిండిన మైసూర్ పాక్ తింటూ, దాని మృదుత్వాన్ని చూసి మురిసిపోయారు.



# కొత్త సినిమాలకు బ్రేక్..
## పవన్ కళ్యాణ్ టీం ఏం చెప్పిందంటే..?

టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కళ్యాణ్ నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ థియేటర్లలో సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే పవన్ కళ్యాణ్ నయా సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నాడని.. ఇందులో భాగంగానే మోహన్ రాజా, దేవా కట్టాతో చర్చలు కూడా జరుపుతున్నాడని నెట్టింట వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. అయితే ఈ వార్తలపై పవన్ కళ్యాణ్ టీం క్లారిటీ ఇచ్చింది. ప్రస్తుతానికి పవన్ కళ్యాణ్ ఎలాంటి కొత్త ప్రాజెక్టుల కమిట్ మెంట్స్‌ను తీసుకోవడం లేదు. కొత్త సినిమాలపై వస్తున్న పుకార్లు అవాస్తవం. ఇప్పటికైతే కొత్త సినిమాలను మొదలుపెట్టే ప్లాన్ ఏం లేదు. అలాంటిది ఏదైనా అప్‌డేట్ ఉంటే అధికారిక ఛానళ్ల ద్వారా మీకు చేరవేస్తాం. ఓజీ 2 విషయంలో ఏదైనా అప్‌డేట్ ఉంటే సరైన సమయంలో పవన్ కళ్యాణ్ స్వయంగా తెలియజేస్తారని వెల్లడించింది. ఇదిలా ఉంటే పవన్ కళ్యాణ్ ఇప్పటికే సురేందర్ రెడ్డి డైరెక్షన్‌లో సినిమాకు సంతకం చేశాడని తెలిసిందే. అయితే ఈ సినిమా ఎప్పుడు సెట్స్‌పైకి వెళ్తుదనేది మాత్రం ప్రస్తుతానికి క్లారిటీ లేదు. మరోవైపు అభిమానులు మాత్రం అన్నీ సరైన టైంలో పవన్ కళ్యాణ్ ఓజీ 2 ట్రాక్‌లోకి తీసుకువస్తాడని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరి పవన్ కళ్యాణ్ నుంచి నెక్స్ ఏ ప్రాజెక్ట్ ముందు వరుసలో ఉండబోతుందన్నది మాత్రం సస్పెన్స్ నెలకొంది.

# ఎంట్రీ సాంగ్ కోసం స్పెషల్ సెట్?



'కల్కి 2' షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందా అని దేశవ్యాప్తంగా ఉన్న సినీప్రియులంతా ఆసక్తిగా ఎదురుచూశారు. ఎట్టకేలకు దర్శకుడు నాగ్‌అశ్విన్ 'కల్కి 2' షూటింగ్‌ని ఓ నెల క్రితం మొదలుపెట్టారు. కమల్‌హాసన్, అమితాబ్‌లపై కీలక సన్నివేశాలను, ఓ ఫైట్ సీక్వెన్స్ కూడా షూట్ చేసినట్టు తెలిసింది. రీసెంట్‌గా ఈ షూట్‌లోకి దుల్కర్ సల్మాన్ ఎంట్రీ ఇచ్చారు. ప్రస్తుతం అమితాబ్, దుల్కర్‌లకు సంబంధించిన సీన్స్ తీస్తున్నారట దర్శకుడు నాగ్‌అశ్విన్. ఇదిలావుంటే.. నెక్స్ షెడ్యూల్ కోసం ఓ ప్రత్యేకమైన భారీ సెట్‌ను నిర్మిస్తున్నారు. ఈ సెట్‌లోనే ప్రభాస్ ఎంట్రీ సాంగ్‌ని షూట్ చేస్తారట. ఈ పాటలో ప్రభాస్‌తోపాటు దుల్కర్ సల్మాన్ కూడా ఉంటారని వినికిడి. కమల్‌హాసన్ ప్రధాన ప్రతినాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో సాయిపల్లవి కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. 'కల్కి 2898ఏడీ' చిత్రం కర్ణుడి పాత్ర ఆగమనంతో ముగిసింది. ఈ సినిమా ఆద్యంతం కర్ణ పాత్రే ప్రధానంగా సాగుతుందట. అందుకే ఈ సినిమాకు 'కర్ణ 3102బీసీ' అనే టైటిల్ కూడా అనుకుంటున్నారు. వీటికి సంబంధించిన అధికారిక ప్రకటన రావాల్సివుంది.

# బాబీ కొల్లితో మరో మాస్ ఎంటర్‌టైనర్‌కు శ్రీకారం చుట్టిన చిరు..




మెగా అభిమానులకు మరో గుడ్ న్యూస్. చిరంజీవి నటిస్తున్న తదుపరి సినిమా గురించి ఆసక్తికరమైన అప్‌డేట్స్ బయటకు వస్తున్నాయి. ఇటీవల ఆయన నటించిన "మన శంకర వరప్రసాద్ గారు" సినిమాతో భారీ విజయాన్ని అందుకున్న మెగాస్టార్, ఇప్పుడు తన కెరీర్‌లో 158వ చిత్రానికి సిద్ధమవుతున్నారు. ఈసారి ఆయన సినిమాకు డైరెక్టర్‌గా బాబీ కొల్లి వ్యవహరించనున్నారు.ఈ చిత్రం షూటింగ్ వచ్చే ఏప్రిల్ రెండో వారం నుంచి ప్రారంభం కానుందని సమాచారం. ఇక ఈ నెలలోనే అధికారిక పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. మొదటి షెడ్యూల్‌లో భాగంగా చిరంజీవి పై సోలో ఎంట్రీ సీన్స్‌ను చిత్రీకరించనున్నారు. ఆ తర్వాత వెంటనే ఓ మాస్ సాంగ్ షూట్ చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.ఈ చిత్రంలో చిరంజీవిని పూర్తి స్థాయి మాస్ అవతార్‌లో చూపించనున్నారని టాక్. అయితే కేవలం మాస్ ఎలిమెంట్స్ మాత్రమే కాకుండా, ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా ఈ సినిమాలో ప్రధానంగా ఉండనున్నాయి. కథ కూడా ప్రత్యేకంగా ఉండేలా డైరెక్టర్ బాబీ కొల్లి ప్లాన్ చేశారని సమాచారం. చిరును కొత్తగా ప్రెజెంట్ చేయాలనే ఉద్దేశంతోనే ఈ కథను సిద్ధం చేశారట. ఈ భారీ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాతలు వెంకట్ కె నారాయణ, లోహిత్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో రూపొందించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

మనం గమనించాల్సిన విషయం ఏమిటంటే, గతంలో చిరంజీవి - బాబీ కొల్లి కాంబినేషన్‌లో వచ్చిన వాల్తేరు వీరయ్య మంచి విజయం సాధించింది. ఆ విజయంతో ఈ కొత్త ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. మాస్, ఎమోషన్, ఎంటర్‌టైన్‌మెంట్ మేళవింపుగా రాబోతున్న ఈ చిత్రం, మెగాస్టార్ కెరీర్‌లో మరో బ్లాక్‌బస్టర్‌గా నిలుస్తుందా లేదా అన్నది చూడాలి.



# తెలుగు సినిమాతో సెకండ్ ఇన్నింగ్స్?

స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లితో వివాహానంతరం సినిమాలకు బ్రేక్ తీసుకుంది అగ్ర కథానాయిక అనుష్క శర్మ. సినిమాల ఎంపికలో సెలెక్టివ్‌గా ఉంటూ పాత్రలపరంగా వైవిధ్యానికి ప్రాధాన్యతనిస్తుందని ఆమెకు బాలీవుడ్‌లో మంచి పేరుంది. ఈ నేపథ్యంలో అనుష్క శర్మ కెరీర్‌లో సెకండ్ ఇన్నింగ్స్‌ను మొదలుపెడుతూ తెలుగులో ఓ క్రేజీ ప్రాజెక్ట్‌లో భాగం కాబోతున్నట్లు తెలిసింది. అల్లు అర్జున్ కథానాయకుడిగా అట్లీ దర్శకత్వంలో రూపొందుతున్న సైంటిఫిక్ ఫాంటసీ చిత్రంలో అనుష్క శర్మ కీలక పాత్రలో నటించనుందని వార్తలొస్తున్నాయి. 'పుష్ప' ఫ్రాంఛైజీ తర్వాత అల్లు అర్జున్ చేస్తున్న సినిమా ఇదే కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ హైప్ నెలకొని ఉంది. ఈ సినిమాలో అనుష్క శర్మ నటించడం ఖాయమని, ఇప్పటికే చిత్రబృందం ఆమెతో చర్చల్ని పూర్తి చేసిందని బాలీవుడ్ మీడియాలో కథనాలొచ్చాయి. రెండు సమాంతర ప్రపంచాల నేపథ్య కథాంశంతో హాలీవుడ్ స్థాయి ప్రమాణాలతో దర్శకుడు అట్లీ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. దీపికా పడుకోన్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్, రష్మిక మందన్న కూడా నటించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. 'ఏఏ22' వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ ఈ ఏడాది ద్వితీయార్థంలో పూర్తవబోతున్నట్లు సమాచారం.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**